# సీతా కళ్యాణ వైభోగమే రామా కల్యాణ రమణీయమే



తెలుగు వత్సరం పుట్టిన తరువాత, తొలిగా వచ్చే పర్వదినం శ్రీరామనవమే! ఆయన పుట్టినరోజు నాడు కల్యాణం జరుపడం భారతీయుల ఆనవాయితీ! ఆంధ్రుల్లో ఈ సాంప్రదాయం మరింత యిష్టకరంగా మనసుల్లో బంగారం పండినంత సంబరంగా చేసుకుంటాం. ప్రతీ ఇంటి గుమ్మం ముంగిటా ముగ్గులు పెట్టుకుంటాం. ద్వారబంధాలకు మామిడాకులు కట్టుకుంటాం. గుడిలో సీతారాముల కల్యాణం జరుగుతున్నప్పటికినీ, ప్రతీ యింట్లోనూ, ఆ పెళ్ళి కళ, సందడి ప్రతిబింబిస్తూనే ఉంటుంది. ప్రతీ ఇంటి గడపకూ, పసుపూ కుంకుమ బొట్లు పెట్టి అలంకరిస్తాం.

మరో మాటను కూడా మననం చేసుకోవాలి. శ్రీరామనవమి వచ్చి, సీతా కల్యాణ మహోత్సవం జరుగకుండా ఏ ఇంటి తెలుగు పిల్లకూ నెత్తిన తలంబ్రాలు పోయరు – అంటే ఏ ఇంటా కల్యాణం తలపెట్టి తలంబ్రాలు పోయరు. ఇది తెలుగువారి లక్షణ లక్ష్యం. అంతేకాదు భద్రాచలంలో సీతారాముల కల్యాణం జరిగిన సమయానికే, ఆంధ్ర ఊళ్ళల్లో సీతారాముల కల్యాణం చేస్తారు. ఇలా సీతారాముల శిరములపై తలంబ్రాలు పడీ పడగానే వరుణదేవుడు పెళపెళా వర్షం కురిపిస్తాడు. అదీ సీతారాముల కళ్యాణ విశేషం. మా అమ్మ ఇంటిచూరు నుంచీ వాననీళ్ళు పడుతూంటే చూచి కళ్ళనీళ్ళు పెట్టుకున్నావంటే ఏముంది నాయనా, ఇందరూ పెళ్ళి చేసుకుని దంపతులయ్యారే కానీ అప్పట్నుంచీ ఏ కొద్ది రోజులు సుఖం అనుభవించా, సీతమ్మ ఏఁవి సుఖం అనుభవించింది. దశరథ మహారాజు శ్రీరామ పట్టాభిషేకం అంటూ ప్రకటించడం, ఆ మరునాడు పట్టాభిషేకం కాబట్టి ఆ రాత్రి సీతారాములు ఉపవాసం ఉండీ, ప్రభాతమునే మంగళ స్నానముల్జేసి చీని చీనాం బరాలూ, ఆభరణాలూ ధరించి ఆనందమకరందాను సంభూతులౌతుండగానే, మందరమ్మ తంత్రంతో కైకమ్మ మనసున కలుషితం చేసి, అలనాడు యుద్ధంలో నీవు దశరథ మహారాజు రథ చక్రం కుంగకుండా, రాజు విజయుడు కావడానికి నీవు సహకరించినప్పుడు ఆయన రెండు వరములిచ్చాడు జ్ఞాపకం ఉందా?

ఆ వరములిప్పుడడుగు. మొదటిది నీ పుత్రుడైన భరతునికి రాజ్యాభిషేకం, రెండవది వెంటనే సీతారాములు చీని చీనాంబరములు, సువర్ణ రత్నహారములూ విడిచి, నార వస్త్రములు ధరించి పద్నాల్గు సంవత్సరములు వనవాసం చేసి రావాలని కోరవమ్మా! సత్య నిష్ఠా గరిష్ఠుడైన దశరథ మహారాజు యిచ్చి చస్తాడమ్మా!' అని చెప్పగానే ఆ ముసలి మహారాజు అలాగే చేసాడు కదమ్మా! కాళ్ళపారాణి ఆరకుండానే, మంచినీళ్ళు సహితమూ ముట్టకుండానే కాళ్ళకు ధరించే ముత్యాలు, రత్నాలు పొదిగిన పాదరక్షలు వేసుకోకుండానే వనవాసానికి వెళ్ళారు కదమ్మా! ప్రాణంలో ప్రాణమైన లక్ష్మణయ్యతో ఉండబుట్టిగానీ – ఆ దంపతులిరువురే వెళ్ళవలసి వచ్చేది కదమ్మా! అని కళ్ళనీళ్ళు పెట్టేసరికి – అదేఁవిటమ్మా, ఆ ముసలి మహారాజుకేఁవి రోగమమ్మా!

అదేఁవి పోయే కాలమోగాని – ఆలస్యం అమృతం విషమని యెఱుగడా? ఆరోజే ఆ రాజ్యాభిషేకం చేయకపోయాడా? ఈ ఘోరం జరిగి ఉండేది కాదు కదా? అయినా భరతుడెలా అంగీకరించడమ్మా?

'వాడు అయోధ్యలో లేడు తల్లీ. తాతగారింట్లో ఉన్నాడు. వార్తాహరుల ద్వారా విషయం తెలియగానే, తండ్రిగారు మరణించారని కూడా తెలియదు. ఛట్ ఛట్మని అయోధ్యకు భరత శతృఘ్నులు వచ్చేసారు. విషయం తెలిసిన భరతుడు నెత్తీ నోరు మోదుకున్నాడు. తల్లియని చూడకుండా కత్తి యెత్తాడు. రామయ్య ఏమనుకుంటాడోనని తమాయించుకున్నాడు. రాముడికే రాజయ్యే అర్హత ఉంది కానీ, తనకా అర్హత లేదని ఖచ్చితంగా చెప్పాడు. తండ్రికి చేయవలసిన కర్మకాండలు జరిపి, శతృఘ్నునితోనూ, వంశగురువు వశిష్ఠుడూ, మంత్రులూ మంత్రాంగంతో వనములకు బయల్దేరి పర్ణశాలలో గల సీతా, రామ, లక్ష్మణులను కలిసాడు. భోరున విలపించాడు. తనకు రాజ్యకాంక్ష లేదనీ, ధర్మాత్ముడవు జ్యేష్ఠుడవైన నీవే సింహాసన మధిష్టించాలని ప్రార్థించాడు. ఇంతవరకూ అమ్మ ఇరుగమ్మల మధ్య జరిగిన సంభాషణకు స్వస్తి చెబుదాం.

భరతుడు వనములకు మందీ మాగదులతో వెడుతూ, సామాన్యుల మాటతో శ్రీరాముణ్ణి ఒప్పించడం కష్టమని తలచి 'జాబాలి' అనే మునివర్యుణ్ణి తనకూడా తీసుకుని వెంట వెడతాడు.

పర్ణశాల వద్ద బయటనే ధనుర్బాణధారియై ఉన్న రామలక్ష్మణులను చూసి – రామా, శ్రీరామా! తండ్రి మాటను శిరసా వహించి, రాజ్యత్యాగం చేసి అరణ్యానికి వచ్చావు. ఆ తండ్రి చనిపోయాడు. ఆయన మాట ఆయనతోనే పోయింది. నువ్వే వారసుడవు. భరతుని ప్రార్థనను మన్నించి, నీ తల్లుల చింతాభరితమైన ముఖములను గాంచి, అయోధ్యకు తిరిగివచ్చి రాజ్యాభిషిక్తుడవై అయోధ్యను పాలించమని నచ్చజెప్పే యత్నం చేస్తాడు. కానీ ధర్మవిశారదుడైన శ్రీరాముడు 'తండ్రి మాట తండ్రితోనే పోయినప్పుడు, కొడుకు తండ్రి వారసుడెలా అవుతాడు. ఇక్ష్వాకు కుల వంశజులు సత్యధర్మాలకు కట్టుబడినవారు. తండ్రి ప్రాణము కోరినను, వెనుక ఆలోచన లేకుండా ప్రాణ త్యాగము చేస్తారు. సత్యసంధుడైన నా తండ్రి దశరథుడు దేహం విడిచినా, ఆయన మాటను జవదాటే హక్కు నాకు లేదు. ధర్మవిరుద్ధమైన మీ వచనాలను అంగీకరించను. ఆయన ఆదేశం ప్రకారం భరతుడే రాజ్యపాలనం చేయాలి. శ్రీరాముడనైన నేను పద్నాల్గు వత్సరములూ వనవాసం చేయాలి – అని నిక్కచ్చిగా సమాధానమివ్వడం చూస్తూంటే రామాయణకర్త వాల్మీకి మహర్షి 'రామో విగ్రహాన్ ధర్మః' అన్నది సత్యం. ఆ మాటలు చెబుతూన్నప్పుడు శ్రీరాముని ముఖ కలవికల్లో కోపంగానీ, తాపంగానీ, మరో విచారంగానీ లేదు. పరంధాముడూ, ధర్మం పట్ల నిబద్ధత కల పరమ మోదకుడు. ఇక్కడ గుంటూరు వాస్తవ్యులూ, ప్రముఖాంధ్ర హితైషులూ, కవులూ, మహోదయులైన శ్రీ జి.ఎల్.ఎన్. శాస్త్రిగారు చక్కగా శ్రీరాముని, కృతజ్ఞతా ఔదార్యములను గూర్చిన పద్యం వివరిస్తాను

**రెక్కలు ముక్కలై చెదరి, రేగిన రక్తపు తూట్లుడొక్కతో**
**స్రుక్కు జటాయువు రూపమును జూచి, ద్రవించి వెంటనే**
**తక్కువ జాతివాడనక, తండ్రికి చేయని ఉత్తర క్రియల్**
**చక్కనజేసి, యాతనికి సద్గతినిచ్చిన రాముని గొల్చెదన్** – అన్నారు.

రావణాసురుడు సీతను రథమ్మీద తీసుకుని పోతూన్నప్పుడు జటాయువు పక్షి ప్రాణాలకు తెగించింది. కొస ప్రాణంలో ఉంది. ఉపకారానికి రఘునందనుడు కృతజ్ఞుడై, పక్షి పార్థివ శరీరాన్ని స్వయంగా దహనం చేసి ముక్తిని ప్రసాదించాడే తక్క పక్షియనే చులకన భావం చూపలేదు. అదీ రాముని గొప్పతనం.

ధరపై పెరుగుతున్న దుర్మార్గుల దౌష్ట్యాలను తునుమాడుటకే శ్రీమన్నారాయణుడే శ్రీరామునిగా అవతరించాడని చెబుతూ జి.ఎల్.ఎన్.శాస్త్రి గారు చెప్పిన రెండు పద్యాలనిక్కడ ఉదహరిస్తున్నాను.

**భరత స్వామిగ పాంచజన్యమును, సర్పస్వామి సౌమిత్రిగా**
**వర శత్రుఘ్ననిగా చక్రమును, శ్రీ వేదేహిగా లక్ష్మియై**
**ధరపై దుష్టుల జంపి శిష్ట జన బాధలు దీర్చగా పూర్ణుడై**
**నవరూపమ్మున 'రాముడై' వెలయు శ్రీ నారాయణుని గొల్చెదన్**

– అన్నారు. ఈ సులభ పదజాల పద్యానికి వివరణ అవసరం లేదనుకుంటాను.

**నతులన్ జేయుచు మ్రొక్కెదన్ శుభకర జ్ఞానప్రకాశా న్వయున్**
**పితృవాక్పాలనా ధీరునిన్, సదయగాంభీరాస్య సంశోభితున్**
**స్మిత భాషిత సువర్తునున్ క్షితి సుతాసీతైక పత్నీ వ్రతున్**
**వింత భాషిత్వ బుతవ్రతున్ – సుగుణ సమ్మిశ్రైక సీతాపతిన్ ।**

– అని వాల్మీకి వర్ణించిన శ్రీరామును నైతిక నైసర్గికత నొకే పద్యంలో చెప్పారు. (వారికి శ్రీ జి.ఎల్.ఎన్. శాస్త్రి గారికి మా అభివందనములు)



"నిరసన కార్యక్రమాలు చింతకాయ పచ్చళ్ళే! ఏదైనా కొత్త నిరసన ఆలోచించి చెప్పండి," అంది శాంతకుమారి మహిళా సభను ఉద్దేశించి. ఆమె ఆ ఊరి రాజకీయ పార్టీ మహిళా విభాగపు అధ్యక్షురాలు. ఈ సభలో ఈసారి ఏ సమస్యను ఎలా తీసుకుని నిరసన ర్యాలీ నిర్వహించాలా అని సుదీర్ఘంగా సభ్యురాళ్ళు చర్చిస్తున్నారు. వాళ్ళు ప్రస్తావించిన సమస్యలు కోకొల్లలు. నీటి ఎద్దడి, కరెంటు కోతలు, దినదినానికి పెరుగు ధరవరలు. ఈ సమస్యల గురించి ఇదివరకే అనేక నిరసన కార్యక్రమాలు జరిపారు

ఖాళీ బిందెలను గరిటలతో మోగిస్తూ, "మాకు కావల్సింది నీళ్ళు రాని కుళాయిలు కాదు," బిందెడు నీళ్ళు అంటూ కరెంటు కోసం కిరోసిన్‌తో వెలిగించిన లాంతరు తిప్పుతూ, లాంతరు యుగం తిరిగి వచ్చింది" అంటూ. ప్లే కార్డులపై మంటల్లో కాలుతున్న బియ్యం, పప్పుల బస్తాలను చిత్రించి, అధిక ధరలపై నిరసన ర్యాలీలు ఇదివరకే నిర్వహించడమైనది.

అందువలన సభ్యురాళ్ళను కొత్త సమస్యను ఆలోచించమని కోరగా, దాంతో ఒకావిడ లేచి, "అధ్యక్షా! కొంతమంది మగాళ్ళు, మగాళ్ళు అనేకంటే 'మద్యగాళ్ళు' మృగాళ్ళు అనడం సబబు! ఆ మగాళ్ళు తప్పతాగి ఇళ్ళకి వస్తుంటారు. గొడవ చేస్తుంటారు. దానివలన వాళ్ళ ఆరోగ్యమే కాదు, ఆర్థిక పరిస్థితీ, కుటుంబ శాంతీ దెబ్బతింటున్నాయి... అంటూండగా అధ్యక్షురాలు అడ్డు వచ్చి, ఇటీవలే కదా మనం మద్యం షాపులు, బెల్టు షాపులు మూసివేయాలని బైటాయింపులు చేశాం. అయినా అవి మూతపడలేదు! కొన్ని మూతబడినా, షాపు యజమాన్లు, వాళ్ళ ఇళ్ళలోంచే సరుకు సప్లయి చేసేస్తున్నారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా, ఎన్ని వాగ్దానాలు వినవచ్చినా ఈ సమస్య ఆచంద్రార్కం కొనసాగేట్టుంది. ఇది ప్రభుత్వం ఆదాయంతో ముడిపడి ఉంది. ఇంత తొందరగా పాత సమస్యనే పురస్కరించుకుని నిరసన జరపడం ఒకే చీర రోజూ కట్టుకుంటూ ఊళ్ళో పేరంటాలన్నిటికీ వెళ్ళినట్టు ఉంటుంది. ఏదైనా కొత్తగా ఆలోచించండి" అందొకామె.

"మన వీధులు చాలా గలీజుగా ఉంటున్నాయి. ఎవరూ చెత్త ఊడ్చుడం లేదు. ఏమంటే ప్రత్యేక రాష్ట్ర నిరసన అంటారు. నిరసన అంటే ఎక్కడి చెత్త అక్కడే వదిలేయడమా? అవి కుళ్ళి ఈగలూ, దోమలూ కొంపల్లో ప్రవేశించడమా? కొంపలు రోగాలపాలై ఆసుపత్రులకు వెడదామంటే కొన్ని రోజులు అసిస్టెంటు డాక్టర్లూ, కొన్ని రోజులు నర్సులూ లేరనీ, కరెంటు లేదనీ, మందులు లేవనీ బాకుల్లాంటి సాకులా? విద్యుదుత్పత్తికి బొగ్గుల్ని వెళ్ళనీయకుండా గనులవారి సమ్మెయా? ఎలక్ట్రిక్ ట్రాన్సుఫార్మాలపై తిరుగుబాటా? రైతులకు కరెంటు యివ్వడం లేదని రైతుల రోదనా! కొనలేని ధరవరుల్లో కూరగాయలు, ఆకుకూరలు, పప్పులు, ఉప్పు, చింతపండు అన్ని ధరలూ ఆకాశం అంటేట్టున్నాయా? ఇవన్నీ విదేశాల్నుంచీ రావాలా? ప్రక్క రాష్ట్రాల నుంచీ రావాలన్నా, ఏమైనా రప్పించాలన్నా బస్సులు తిరగనీయరా? రోగమొచ్చినా, రొచ్చు వచ్చినా ఇంట్లో చచ్చేది మనమే కదండీ! అధ్యక్షా! బడికి వెళ్ళిన పిల్లవాడు బంద్‌కు వెళ్ళాడో, ఏమయ్యాడో అని మనమే కదా బాధపడాలి. మొన్న సోమమ్మ గారి అబ్బాయిని బంద్‌లో మొదటి వరుసలో రాళ్ళు రువ్వడానికి నిలబెట్టి పోలీసోళ్ళపై రాళ్ళు రువ్వమన్నారుట. పిల్లగాడు. వాడేం చేస్తాడు. చెప్పినట్టు కంకర రాళ్ళు రువ్వాడు. పోలీసోడి నుదుటికి తగిలి, స్పృహ తప్పిపోయాడు. ప్రక్క పోలీసోడు తుపాకీ ఎక్కుపెట్టి కాల్చేసాడు. ఆ తల్లి సోమమ్మ ఏడుపే ఏడుపు. ఆపలేకపోయాం. ఏఁవిటండీ బంద్‌లు? ఆ నాయకుడే వెళ్ళి ముందు నిలబడలేకపోయాడా?

వాడెందుకు నిలబడతాడండీ! చచ్చిపోడూ – ప్రభుత్వాన్నీ తప్పుపట్టలేము అన్నీ మనమే నాశనంచేసి, అది యివ్వండీ ఇది యివ్వండీ అంటే వాడెందుకిస్తాడు? ఎక్కణ్ణుంచి యిస్తాడు? మగవాడింటికి వచ్చి ఏఁవి వండావ్ అంటాడు, కంచం పరుచుకుంటాడు. తాగమనడానికి బిందెలో నీళ్ళు కూడా లేఁవు. కుళాయిల్లో నీళ్ళొస్తేగా! మగవాళ్ళకేఁవీ పట్టదు. నాయకులకు ఎక్కడ తింటున్నారో, తాగుతున్నారో – వారికి అసలు పట్టదు. అందుచేత – ఏఁవిటా అందుచేత? మన మహిళలమంతా చీపుళ్ళు పట్టాలి. వీధులల్లో వీరవిహారం చేయాలి. కనిపించిన మగాణ్ణి (వాడెవడైనా సరే!) చీపురు కట్టలతో కొట్టాలి.

అన్ని చీపుళ్ళు ఎక్కడ కొనగలమండీ! నలుగురి కొకరు చీపురు పట్టుకొంటే చాలు. అటు ప్రజల్ను హింసలు పెట్టేవారికీ చోద్యం చూస్తున్నట్టు, చూస్తూన్న ప్రభుత్వానికీ బుద్ధి వస్తుంది.

భేష్ – సుందరమ్మగారూ! రేపట్నుంచే చీపుళ్ళ ఉద్యమం ప్రారంభిద్దాం. భేష్ భేష్ సరియైన నిర్ణయం. వెంటనే ప్రారంభించండి అన్నారు. మహిళలు తలచుకుంటే కానిదుందా! ఆరోజు వస్తుందేమో చూడండి.







# సమస్యల తో'రణాలు'



తెలంగాణా అంటూ అంతశ్శత్రుత్వంతో పచ్చని పైరులు పసిడి
'చీమకైనా హాని తలపెట్టని తెలుగుజాతి' శీర్షికన ఆంధ్ర
భువియైన రాష్ట్రాన్ని మరుభూమిగా మార్చడం పాడియనిపించుకోదు అన్నారు.
సంపాదకుల వారి మాటతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను.
సంపూర్ణ సత్యమిది, మార్చి 2013 ప్రముఖాంధ్రలోని
అన్నపూర్ణగా పేరొందిన ఆంధ్రదేశము అల్లకల్లోలాలతో అల్లాడుతుంటే ఏవిధంగా బాధపడకుండా ఉండగలము.
మీ మాటలు సంకుచిత భావాలు కలవారికి, విశాల మనస్తత్వం లేనివారికి, స్వార్ధపరులకు, విభజనను సృష్టించే
విధ్వంసకారులకు, ప్రతినిత్యమూ సమస్యలను సృష్టిస్తూ అందు ఆనందాన్ని అనుభవించే నరరూప రాక్షసులకు కనువిప్పు
కావాలి.

దేశములో సగటు మనిషి ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాణ్వేషణకై ప్రయత్నాలు చేయాలిగాని, స్వార్ధచింతనతో
సమస్యలను సృష్టించడమేమిటో? మతపరంగా, జాతిపరంగా, వర్గపరంగా ఎక్కడ చూసినా సమస్యలే. ఈ సమస్యల
వలయాలలో సామాన్య మానవుడు చిక్కుకొని ఎంతగానో సతమతమౌతున్నాడు!

విభజన సమస్యకే వద్దాం. ఏమిటీ విభజన వల్ల లాభం? సమస్యను రేకెత్తించే ప్రతివారూ తనకు తెలిసిన
సాక్ష్యాధారాలతోనే ముందుకు వస్తారు. అందులో సందేహము లేదు. అయితే అందువల్ల కలిగే అనర్ధాల గురించి
ఆలోచించరు. తాను రాజేసిన ఆ అగ్నిలో ఎందరు ప్రాణాలు కోల్పోయినా, నిరాశ్రయులైనా, యిబ్బందుకు లోనౌతున్నా ఆ మంట ఆరిపోకూడదు.

ఈ అలజడులను, అవరోధాలను సృష్టించే వీళ్ళు రేపటిని గురించి ఆలోచించేవారా? కాదు, ఎందుకంటే వారికి అన్నీ వున్నాయ్. అలజడుల
కారణగా అశువులు బాసిన వారి గురించి వారు ఆలోచిస్తున్నారా? ఆలోచించరు. కారణం వారుగాని వారి సంతతిగాని చనిపోయినవారిలో
వుండరు. అంతమంది చనిపోయారు, ఇంతమంది చనిపోయారు. ఇంకా చాలామంది చనిపోతేగాని మనకు న్యాయం జరగదంటూ
మాట్లాడుతారుగాని, చనిపోయినవారిని గురించి గాని, వారి కుటుంబాన్ని గురించి కాని ఏ ఒక్కరూ ఆలోచించరు!

ప్రపంచములోని అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం మనది. శాంతికి నిలయం మన దేశం. ఒక చెంపన కొడితే మరో చెంప చూపే దయాగుణ
సంపన్నులు మనవారు. అలాంటి పుణ్యభూమిలో ప్రతినిత్యం సమస్యల తో'రణాలు' కట్టడమేమిటి?

ఏ సమస్య అయినా పరస్పర చర్చలతో సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలి. మేమూ వేచి చూసాము. పరిష్కారము కనుచూపు మేరలో
కనబడుటలేదు. ఎంత కాలమలా వేచి చూడాలి? అంటున్నారు సమస్యల సృష్టికర్తలు.

నిజమే కావచ్చు, ఒకటి ఆలోచించండి. ఒక తల్లికి యిద్దరు బిడ్డలు. ఒకడు కాస్త ఎక్కువగా తింటాడు, మరొకడు తిండిపై అంతగా
ధ్యాసలేనివాడు. కాని తల్లి యిద్దరికీ సమానంగానే పెట్టాలని కూర్చుంటుంది. వారిమధ్య అన్నం పళ్లెంతో. పెద్దవాడు కాస్త ఎక్కువగానే తిన్నాడు.
చిన్నవాడికి చాలినంత లేదు. లేదని తల్లి చిన్నవాడిని చిన్నచూపు చూడక వెంటనే ఇంకొంచెం తీసుకొచ్చి పెడుతుంది. నీకు కావలసినప్పుడు
లేదు కదా. ఇప్పుడు నాకొద్దు అంటూ అమ్మపై అలిగి ఇల్లు విడిచి వెళ్ళిపోతానంటాడు. ఇద్దరిలో తల్లి, ఎవరిని వదిలిపెడుతుంది?

చిన్నవాడి మనస్తత్వమే ఈ విభజనవాదుల మనస్తత్వం.

ఇవేవో కాకమ్మ కథలు అని అనుకోవచ్చు. కాని యిది సత్యం. ఇలాంటివి ప్రాంతమైనా, కులమైనా, మతమైనా, ఏ కారణములోనైనా జరిగే
చిన్న చిన్న సమస్యలను గోరంతను కొండంతగా చేసి తమ స్వార్ధానికి వాడుకొంటున్నారు కొందరు
వాటి కోసం కాలు దువ్వుకుంటే కష్టాలు, కన్నీళ్ళు తప్ప మరేమీ వుండవు.
అందరినీ. ఇది మంచిది గాదు. కలసి వుండే కలదు సుఖం. క్షణికమైన

కాబట్టి వారి వారి స్వార్ధానికి, వారి వారి సంకుచిత భావాలకు
సాధారణ ప్రజలు సంకటస్థితిలో పడకూడదు. వీరి సమస్యల కారణంగా
ప్రతిరోజూ సతమతమయ్యే సామాన్యుని గురించి వీరు ఆలోచించాలి.

అన్నమో రామచంద్రా అనే ఆర్తనాదాలను ఆలకించండి. పరిష్కారానికీ
పరిశ్రమించండి. సామరస్య వాతావరణాన్ని కల్పించండి. తిట్లకు
తిలోదకాలివ్వండి. ఉద్వేగాలకు ఉరేయండి. సోదర భావంతో పరిష్కారానికై
ఒక వేదికనేర్పరచండి. తద్వారా సమస్యలకు శాశ్వత సమాధిగట్టండి అని
పెద్దలు గోటేటి వారి మాటలను బలపరుస్తూ శాంతికాములము అభ్యర్ధిస్తున్నాము.

మనది సువిశాల దేశం. సస్యశ్యామలమైన దేశం. సఖ్యతకు, సౌభ్రాతృత్వానికి
పేరొందిన దేశం. స్వార్ధపరులైన కౌరవుల మదమణచిన పాండవులేలిన పవిత్ర
దేశం. దీన్ని ముక్కలు చేయకండి. సర్దుబాటుతో శాంతియుతంగా జీవిద్దామని
తెలుపుకుంటూ పెద్దలు శ్రీ గోటేటి శ్రీరామారావుగారు చక్కటి అభిప్రాయాన్ని
తెలియచేసినందుకు కృతజ్ఞతలు తెలియచేసుకొంటున్నాను.

**– గుడిమెట్ల చెన్నయ్య,**
చెన్నై

మన చెవులకు మంచి వినపడదు. అందుచే మనం చెవిటివాళ్ళం. మన కంటికి మంచి కనిపించదు. అందువలన అంధులం. మన సంస్కృతి మనకు నచ్చదు. మన భాషపై మనకు ఆసక్తి లేదు. అందుచే మన భాషకు మనమే పరాయివాళ్ళం. ప్రతీదానికీ మనం నాయకులపైననో, గురువులపైననో ఆధారపడి బ్రతుకుతున్నాం. అందుచే మనకు మనమే పరాయివాళ్ళమయ్యాం. బ్రౌను దొర మన భాషకూ, పురాతన గ్రంథ ఔన్నత్యానికీ, వేమన వంటి నీతి శతకాలకీ, వ్యాకరణ, నిఘంటువులు వంటి ప్రామాణికమైన సాహిత్యం పునాదులు తీసి గోడలు కట్టి నీడనిచ్చాడు. పరాయివాడికి ఉన్న మన భాషపై అభిమానం, ప్రేమ, మమకారం, గౌరవం మనకు లేదు. మన భాష పరాయిభాష. పునాదులతో మన సంస్కృతినీ విజ్ఞానాన్ని తవ్వి తట్టల్లో పోసి పారవేస్తే పాశ్చాత్యులు కళ్ళకద్దుకుని ఆ పునాదులపై సౌధాలు కట్టారు. అంతరిక్ష జ్ఞానం అస్త్రజ్ఞానం కలిగి మనపైననే ఎగ్గుపెట్టారు. మన సంస్కృతిపై అగ్నిని కురిపిస్తున్నారు. చివరకు మనమెలా తయారయ్యామంటే మన వేళ్ళతో మన కళ్ళను మనమే పొడుచుకునే వాళ్ళమయ్యాం.


*Lovely Stay at Holy Tirupathi* *The Gateway of Lord Balaji*

**HOTEL MAYURA**

**204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)**
**(Opposite Bus Station)**
**Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911**
**e-mail : mayurahotels.yahoo.co.in, Grams : "MAYURA"**

# మనవారి ఘ(గ)న' విజయం



శ్రీహరికోట రాకెట్ కేంద్రం

మూడు దశాబ్దాల క్రితం అక్కడికి వెళ్ళాలంటే నాటు పడవలే శరణ్యం. కాని ఇప్పుడు ఆ దీవి నుంచి అంతరిక్ష నౌకలే నింగిలోకి దూసుకు పోతున్నాయి. కుంకుడు, పేము, వెదురు లాంటి సహజ వనరులను బకింగ్‌హాం కాలువ ద్వారా చెన్నైకు తరలించు చోట ఇప్పుడు దేశదేశాల రాకెట్లే అంతరిక్షంలోకి సాగిపోతున్నాయి. భారత సాంకేతిక నిపుణుల ప్రతిభకు అదో సాక్ష్యం. అదే శ్రీహరికోట. అక్కడ నెలకొల్పిన షార్ నుంచి రాకెట్లు ప్రయోగిస్తున్నారు.

ఇప్పటివరకు మొత్తం 28 రాకెట్ ప్రయోగాలు జరగ్గా, అందులో 23 విజయ వంతమయ్యాయి. ఆ రకంగా ఒకే కేంద్రం నుంచి ఎక్కువ వరస విజయాలు పొందిన ఘనత షార్‌కు దక్కింది. భారతీయ ఉపగ్రహాలు విదేశాలనుంచి పంపే స్థితి నుంచి నుంచి నేడు విదేశీ ఉపగ్రహాలను షార్ నుంచి పంపిస్తున్నట్లు ఎపిజె అబ్దుల్ కలాం తన 'వింగ్స్ ఆఫ్ ఫైర్' పుస్తకంలో కళ్లకు కట్టినట్లు వ్రాసారు.

అది నలభయ్ నాలుగు ఎకరాల దట్టమైన అటవీ ప్రాంతం. తూర్పున బంగాళాఖాతం, పడమర, దక్షిణ దిక్కులలో సువిశాలమైన పులికాట్ సరస్సు. అటు సరస్సుకు ఇటు బంగాళాఖాతానికి మధ్య ఉన్న అటవీ ప్రాంతమే ఈనాటి శ్రీహరికోట దీవి. నెల్లూరు జిల్లా దక్షిణ సరిహద్దులలో సహజసిద్ధ వనరులతో కళకళలాడే ఆ దీవులలో యానాది తెగలు, తూర్పు రెడ్లు ఉండేవారు. శ్రీహరి కోట వెళ్లాలంటే అప్పట్లో పడవలే ఆధారం. బోదకాలు ఉంటే ఠక్కున శ్రీహరికోట వాసిగా గుర్తించేవారు. ఆ దీవులనిండా బోదకాలు రోగులే. ఇదంతా 1969కి ముందునాటి మాట. మరి ఇప్పుడో... ప్రపంచంలోనే రెండవ అత్యుత్తమ రాకెట్ ప్రయోగ వేదిక. అంతరిక్ష పరిశోధనలలో భారత్ అగ్రరాజ్యాల సరసన స్థానం పొందిన క్రమంలో శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం పాత్ర చరిత్రాత్మకమైనది. ఈ విజయం వెనుక ఉన్న కృషి మన శాస్త్రవేత్తలదే!

### చైనా యుద్ధం నేర్పిన పాఠం

1962లో భారత్-చైనా యుద్ధం జరిగింది. చైనా సైనికశక్తి, ఆధునిక ఆయుధాల ధాటికి భారత్ వెనక్కు తగ్గాల్సి వచ్చింది. ఈ గుణపాఠంతో భారత్ ప్రభుత్వం తన పంథాను మార్చుకోవలసి వచ్చింది. క్షిపణుల అవసరాన్ని మన దేశం గ్రహించింది. అందుకనువైన ప్రదేశంగా ఆంధ్రదేశంలోని శ్రీహరికోట సరియైన స్థలంగా తోచింది. ఇక్కడ ఎందరో తెలుగు శాస్త్రకారులు పనిచేస్తున్నారు. ●

# జానపద పురాణాల పోకడలు చిత్రవిచిత్రంగా, వినసొంపుగా ఉంటాయ్!

రాయలసీమ జిల్లాల్లో గొబ్బి పాటలు ఆ ప్రాంత జాతీయతతో చరిత్రను కట్టిన గుడులు ఎదురు ఎదురుగానే ఉంటాయ్. గంగమ్మకు పోతురాజు సోదర వరుసవాడట. ఆ యిద్దరి మధ్యా సయోధ్య అయోధ్యలున్నాయ్. గొబ్బి పాటల్లో వారి సంబంధం కొట్టొచ్చినట్లుగా ఉంటుంది.

**గంగమ్మ తమ్ముడూ గజపోతులన్న గొబ్బీయలో**
**గంగమ్మ దొక్కింది గ(ఘ)నమైన ముల్లు...**
**ముల్దియర గజపోత ముల్లట్లదియరా...**
**ముల్లెటదీస్తూనే మునిమబ్బులోనా...**
**కానీర గజపోత కానీర నీవు...**
**నీ గొట్టె కొట్టించి నోటి కందిస్తూ...**
**నీ పేగు పెరికించి జందెమే యిస్తు...**
**నీ నెత్తురే పోసి దీపమెలిగిస్తూ...**

- ఇలా శ్రావ్యంగా చిత్తూరు యాసతో సాగిపోతుంది.

రాయలసీమలో గొబ్బె పాటలు ప్రసిద్ధిగొన్నవి. తెలంగాణాలో గొబ్బెమ్మలు పెట్టినా అభినయిస్తూ, బ్రతుకమ్మ పండుగలోనే పాడుతున్నారు. జానపదుల పాటలు చిత్రచిత్రంగా ఉంటాయ్.

**సాకలి సరవన్నా రెండు సలవలుదేరన్నా రెండూ...!**
**కుమ్మరి గురిసెట్టీ రెండూ కుండలు దేరన్నా రెండూ!**
**అరటి పండ్లాగారమే గౌరమ్మ చింతపూల సింగారమే**
**నీదీ నిదానమే గౌరమ్మ నిద్రకు జయకాలమే!**
**సన్నగిరి చాపపైన చాలించి నిద్దురపోవే సంపతి గౌరమ్మా**
**రాగులు రాగులు తిప్పంగా - రాగులు కడవ నిండంగా**
**- నా వెండి గౌరమ్మా, నువ్వు నిద్రపోవమ్మా!**

ఆంధ్ర జిల్లాలోని ఏ ప్రాంతమైనవారైనా, జానపద సాహిత్యంలో భక్తి భావానికే ప్రాధాన్యమిచ్చి, జనం నోటిపై పది కాలాల పాటు నిలిచిపోయే కీర్తనలు పాడుతున్నారు.

**హరి హరీ నారాయణ - ఆదినారాయణుడా కరుణించి మమ్మేలు కమలలోచనుడా -** అని పాడడం జనలోకంలో ఇప్పటికి ఉన్నది. చాలామంది జానపద కళాకారులు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఉన్నచోట అలాగే ఉండిపోయారు. అలాటివారికి పెద్దగా చదువు సంజెలు లేకపోయినా, ఉన్న జానపద విద్య కూడు పెట్టకపోయినా, తరం మారి కొత్త తరం వచ్చినా, యాసలో తేడా ఉండవచ్చు కానీ ఆ వృత్తిని విడిచిపెట్టలేదు. తమిళనాడు ప్రభుత్వంలో ఎవరు అధికారంలోకి వచ్చినా, ఈ జానపద కళాకారులను ప్రోత్సహిస్తూ కాపాడుకుంటున్నారు. ఇప్పటికీ పార్కుల్లో రాత్రిపూట జానపద కళా నృత్య సంగీత కార్యక్రమాలకు ప్రోత్సాహమిస్తున్నారు. సురభి కళాకారుల వలె వారు ఆలపించేవన్నీ, రామాయణ, భారత, భాగవత గ్రంథాల్లోని ఇతివృత్త సారాంశమే! ఐతిహాసికమే! లేదా పాత రాజుల చరిత్ర, గ్రామ దేవతల చరిత్రలే పాడతారు. చెన్నయ్ వంటి మహానగరాల్లో గ్రామ దేవతల ఆలయాల్లో రికార్డు పాటలు పెట్టినప్పటికినీ, రాత్రి 10 గం॥ల నుంచీ తెల్లవారేదాకా జానపద పాటలతో కూడిన కథలు వింటూనే ఉంటూండడం ఆచారంగా పెట్టుకున్నారు. వారంతా ఒక కాలంనాటి తెలుగువారే! సోదర తమిళులకు ఆ విద్యను సహృదయంతో అభ్యసింపచేసారు. ఎంతటి నాస్తికత్వం ప్రబలినప్పటికీ, జానపద సాహిత్యాన్నీ, కళాకారులను తమిళులు నిరసించలేదు.


బలం చేకూర్చి, భయం, పిరికి, పిశాచ, సర్వదోషాలను నివారించే

**నరసింహ స్వామి ఉంగరం**

ధర రూ. 400/- మాత్రమే

Narasimha Swamy Ring



సన్నగా, బక్కపల్చగా ఉన్నవారు, ప్రతి విషయానికి భయపడేవారు ఈ ఉంగరాన్ని ధరిస్తే బలం, ధైర్యం కలుగుతుంది. ఈ ఉంగరం ధరించడం వల్ల కారాగారవాసం, దాస్యం వంటివి నిర్మూలించబడతాయి. ప్రహ్లాదునికి రక్షణ నిచ్చిన ఈ స్వామి, ఈ ఉంగరం ధరించిన వాళ్ళకు సర్వకాల సర్వావస్థలలోనూ తోడునీడై కాపాడుతారు. ప్రతి రోజు "ఓం శ్రీం హ్రీం క్లీం ఐం శ్రీ నృసింహ స్వామి దేవతాభ్యో నమః" అనే మంత్రాన్ని పఠించి, ఈ ఉంగరాన్ని తాకితే వారికి ఎదురనేది ఉండదు. చేతబడి, బాణామతి, చిల్లంగి, దృష్టి, సమ్మోహనం, వశీకరణం ద్వారా కలిగే దోషాలను ఇట్టే నివారిస్తుంది. బుద్ధిమాంద్యం వున్నవారు, చురుకుదనం లేనివారు, చదువులో అంతగా రాణించని విద్యార్థులు, జన్మతహా మెదడు ఎదుగుదల సరిగా లేక తెలివితేటలు కరువైన వ్యక్తులు ఈ ఉంగరాన్ని ధరించినట్లయితే అన్ని శుభాలే కల్గుతాయి. ఉగ్ర నక్షత్రజాతకులైన శతభిషా, ఆరుద్రా, జ్యేష్ఠా, స్వాతి, విశాఖ, పూర్వాభాద్ర వారు తమ నక్షత్రానికి ప్రతీకైన ఈ నరసింహస్వామి ఉంగరాన్ని ధరిస్తే కార్యసిద్ధి కలుగుతుంది. సర్పశాపాలు, సర్వదోషాలు, కుజదోషాలు వున్నవారు ఈ ఉంగరం ధరించడంవల్ల ఈ దోషాల ప్రభావం ఉండదు. జన్మతః జాతకంలోని మూడొవ ఇంటిలో శుభగ్రహం ఉండేవాళ్ళకు ధైర్యం ఉండదు. ఇటువంటి వారు ఈ ఉంగరాన్ని ధరించినట్లయితే వాళ్లకు మంచి ధైర్యం లభిస్తుంది. వాతరోగాలున్నవారు, ఉన్మాదము, పిచ్చి వంటి అవలక్షణాలున్నవారు ఈ ఉంగరాన్ని ధరించడం మంచిది. అంటే వాతంవల్ల వచ్చే కండర, హృదయ వ్యాధులు దీనితో నిర్మూలించబడతాయి. ఇంట్లో ముగ్గురికి రాహుదశ నడుస్తున్నప్పుడు వారు ఈ ఉంగరం ధరిస్తే శుభాలను పొందుతారు. తులారాశిలో రవి ఉన్న వ్యక్తులు దీనిని ధరించడంవల్ల తండ్రితరపు ఆస్తి లభించడమేకాక, తండ్రితో సఖ్యత ఏర్పడుతుంది. రాహువు శుక్రునితో కల్సి మిథునరాశిలో ఉంటే పిశాచ పీడలుంటాయి. అంటే వీళ్ళకు పీడకలలు, ఎవ్వరూ చూడలేనటువంటి దృశ్యాలు కన్పిస్తుంటాయి. వీటిని నివారించడానికి ఈ ఉంగరాన్ని ధరించడం మంచిది. డా॥ బల్లా జయదేవానంద శాస్త్రి

పై పవిత్ర సామగ్రి కావల్సినవారు మాకు ఫోన్ చేసి మీ అడ్రస్ తెలియజేస్తే, పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్ మ్యాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

Estd. 1975 PAVITHRA SAAMAGRI PARISODHANA NILAYAM BAKTHITODAY

:09840259871, 04424837505


BAKTHITODAY PAVITHRA SAAMAGRI PARISODHANA NILAYAM
Balabharathi Nilayam, Post Box No. 2645, New No. 49
Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024
www.bakthitoday.blogspot.com ; www.indiamart.com/bakthitoday-pavithra

# ఆయన్ను అందరూ 'ఆంధ్ర షేక్స్పియర్' అన్నారు! మరికొందరు ఆంధ్రా ఎడిసన్ అన్నారు! అపహాస్యంగా లేనేలేదూ!!

## వాళ్ళనే ఆంధ్ర పానుగంటి, ఆంధ్ర ఎడిసన్ అందాం!! పానుగంటి లక్ష్మీ నరసింహారావుతో పోల్చతగ్గవారు మనలోనే లేరు! లేనేలేదు!!!

కేసములూ, మీసములూ తెల్లబడినా, ఆయన భాషా ఘసందు పస తగ్గలేదు. 'సాక్షి'కి 'సాక్షి'గా చెప్పుకోదగినవారు పానుగంటి లక్ష్మీనరసింహారావు గారే! మేలివంటి కవిత్వంలో మేను పులకరించే హాస్యారసాన్ని పొంగించారు. అందు కొంత సున్నితమైన వ్యంగ్యపోటును గుప్పించారు. సమాజాన్ని నీతి నియమబద్ధంగా నడుచుకునే పోపు పదార్థాలను వేసి జిహ్వాకు కొత్త రుచులను అందించారు.

అన్నంలో బెల్లం కొన్ని సుగంధాల పొడిని వేసి తీపి పొంగలి రుచీ చూపించారు. అన్నంలో పసుపువేసి, చింతపండు రసంపోసి మిరప సరకులతో పులిహారనూ తయారుచేసిన రచనలను చేసి, అటు స్వీటూ, ఇటు హాటూ రుచులూరే రచనలను చేసి, ముందు ముందు సమాజంలో చెందే పరిణామా లను మూటగట్టి ఆనాడే యిచ్చారు. ఆయన దీర్ఘదర్శనం చేసిన మాతృభాషా కాలుష్యం, నేతలు నూలుతో నేసే, అవినీతి వస్త్రా లెన్నో ధరించి ధరసింహాసనాన్ని అవినీతి, వక్ర విక్రమాలతో విక్రయిస్తారని ఆనాడే చెప్పారు. భాష కౌశల్యాన్నీ చంపకండిరా! అది మీనుంచీ తొలగి వలస పోతుందిరాయని, చేప పొలుసు లను తోమి తోమి తొలగించి వేసిన తెలుగువారనిపించు కోవాలిరా అని ఆనాడే చెప్పారు. అడ్డమైన వాడికీ ఓటువేసి నీతికి ధర్మానికీ అడ్డుకట్టవేసి ప్రమాదాన్ని తెచ్చుకోవద్దని 'సాక్షి' వ్యాసాల్లోని జంఘాల శాస్త్రిచే చెప్పించి దీర్ఘదర్శనం చేయించిన కవి పానుగంటి. ఆ ఘనాపాటి పానుగంటికి షేక్స్పియర్‌కూ, ఎడిసన్ తోనూ ఎలా సాటియని చెబుతారు ఎంగిలిపీసు వెధవల్లారా అని గత అమ్మావాస్య అర్ధరాత్రి కూడా ప్రశ్నించారు. ఆంగ్ల సాహిత్యంపై మనవారికున్న భక్తిప్రపత్తులతో లండన్ వెళ్ళి షేక్స్పియర్ సమాధిని సందర్శించి వచ్చారు. సాహిత్యపరంగా అదేమంత తప్పు కానపృటికినీ పానుగంటి తుదిశ్వాస విడిచిన చోటికి వెళ్ళి, ఓ నమస్కారం పెట్టి ఒప్పు కార్యం చేయవచ్చును కదా - యని జంఘాలశాస్త్రికి కలిగిన ఓ సందేహం.



19వ దశకంలోనే ఆయన తెలుగు భాషను పాత క్రొత్తలను మేళవించి, మృదు సరస సరళిలో రమ్యభావాల్ని రంగరించి, ముదరహాసం, మొరటు హ్యాసానికి తావు యివ్వకుండా అప్పుడే ఆధునిక పోకడలతో 'సాక్షి' వ్యాసాలను అనేక సంపుటాలుగా, పునఃముద్రణలను నోచుకున్న గ్రంథమదే!

పానుగంటివారు 1865 సంవత్సరం నవంబర్ 2వ తేదీన, తూర్పు గోదావరి జిల్లాలోని సీతానగరంలో, పానుగంటి వెంకట రమణయ్య, రత్నమాంబ దంపతులకు జన్మించారు. విద్యాభ్యాసంలో మంచి చురుకుదనం గల విద్యార్థిగా 1884లో మెట్రిక్యులేషను, 1888 సం॥ములో బి.ఏ. పట్టాలందుకున్నారు. ఆ కాలంలో ముఖ్యంగా బ్రాహ్మణులలో ఆంగ్లంలో పట్టాందుకున్న వారరుదుగా ఉండేవారు. అందునా తూర్పుగోదావరి జిల్లాలోని బ్రాహ్మణులెక్కువగా వేద విద్యాభ్యాసనంపైననే ఎక్కువగా శ్రద్ధ వహించేవారు. భూములున్న వారు వ్యవసాయమునకు ప్రాధాన్యత యిచ్చేవారు.

తూర్పుగోదావరి జిల్లాలోని పిఠాపురం మహారాజుగారికి సాహిత్యమన్నా, పండితులన్నా అపారమైన ప్రేమ. ఆనాడు పిఠాపురం రాజావారి సహకారం పొందని కవియే లేరు. ఆయన కాలంలో సాహిత్యం ఎంతో ముందడుగు వేసింది. పానుగంటి వారు పత్రికలో వ్రాస్తున్న 'సాక్షి' వ్యాసాలను చదివి ఉప్పొంగి పోతూండేవారు పిఠాపురం రాజు. తెలుగు భాషా తీరులను, ఉన్నత సాహితీ గ్రంథాలను ముద్రించి ప్రజల్లో భాషపై మక్కువ పెంచాలని ఎందరో పండితులను తన దర్బారుకు పిలిచి ప్రోత్సహించేవారు. భాష వర్ధిల్లాలంటే వ్యాకరణం, ప్రామాణిక నిఘంటువుల అవసరాన్ని గుర్తించి సూర్యారాయాంధ్ర నిఘంటవు రూపకల్పనకు రాజావారెంతో శ్రద్ధను వహించారు. 'సాక్షి'తో పండిత పామరులను విశేషంగా ఆకర్షించిన పాను గంటి నరసింహారావును రాజ దర్బారుకు పిలిపించి జనమోదకరమైన 'విప్రనారాయణ' రాధాకృష్ణ, కాంతాభిరామం, రాతిస్థంభం, కల్యాణరాఘవం, పాదుకాపట్టాభి షేకం' వంటి పౌరాణిక ఇతివృత్తం గల నాటకాలు వ్రాసేట్టు ప్రోత్సహించారు. పానుగంటి వారి నాటకాలన్నిటినీ ఆరోజుల్లో ప్రదర్శించని ప్రసిద్ధ నటులు లేరు. పాదుకా పట్టాభిషేకం, విప్రనారాయణ, రాధాకృష్ణ నాటకాల్లో అద్దంకి శ్రీరామమూర్తి వంటి మహానటులు నటించారు. 'పాదుకా పట్టాభిషేకం'లో దశరథునిగా అద్దంకి వారు పాడిన పద్యాలు యింకనూ కొందరి వీనుల్లో మ్రోగుతూనే ఉన్నాయ్. ఈ సాహిత్య నవ వసంత భానుడు స్వాతంత్ర్యోదయ భానున్ని దర్శించకుండానే 1940 సం॥ము అక్టోబర్ 14న కన్ను మూసారు. కవులూ కళాకారులకేవి శాపమోగాని, ఆయన మరణించేనాటికి లేమితనం వారిని ఆవహించి ఉన్నదని తెలుస్తూంది.

### ఆనందం

## జ్ఞానపీఠం అవార్డు రావడం



కథా రచయితగా ప్రవేశించి, నవలా రచయితగా జ్ఞానపీఠ పురస్కారం గ్రహిస్తున్న మిత్రులు శ్రీ రావూరు భరద్వాజ గారిని అభినందిస్తూ, ఆనందం వ్యక్తీకరిస్తున్నాం.

(వచ్చే సంచికలో భరద్వాజ విశ్లేషణ)

### ఆవేదనం

## పి.బి.శ్రీనివాస్ లేరనే విచారం



ఎక్కడ కనిపించినా మధుర వాగ్వాణి గోటేటి గారూ! అని ప్రియ సంబోధనం చేసే వాణీ అనుగ్రహ స్వర, సాహిత్య సామ్రాట్‌ను కోల్పోయాననే విచారం జీర్ణించులేకపోతున్నాను. తెలుగు భాషలోని 56 అక్షఱమాలను వచ్చే సంచిక నందు వివరించుచున్నాం.

ఆశలేనివాడూ, అందరి బాగూ కోరేవాడూ పి.బి.శ్రీనివాసుడొక్కడే! ఆయన లేని లోటును పూరించలేం!

*If you want Comfortable Stay - Stay at*

badam group

**BADAM BALAKRISHNA HOTEL**

6-1-1081, Lakdi-ka-pool, Hyderabad - 500 004.
Grams : HOTELKRISH
Phone : 23231652, 23231653, 23231654, 66784151, 66784153
Fax : 040 66663114

# చీరకట్టి సింగారించుకునే అమ్మాయీ! భద్రతంతా చీరలోనే ఉన్నది!!

## అ(హ)త్యాచారాలు తగ్గడానికి అర్థ శరీర దుస్తులు ధరించకపోవడం మేలు!




బాల్యం తక్క, యవ్వన, కౌమార, వృద్ధ దశలో కూడా ఆడవారి అందం చీరల్లోనే ఉంది. అంచుల చీరలూ, అంచులపై అద్దాలు కుట్టిన చీరలూ ఫేషన్ అటువారినుంచీ ఆధునిక స్త్రీలకు కూడా వచ్చింది. అయితే అమెరికాలో కూడా తెల్లవారు కూడా చీరలు కడుతున్నారు. మన తెలుగుదేశం ఆడవాళ్ళు, ముఖ్యంగా గ్రామాల్లోని వారే చీరలు కడుతున్నారు. కొందరు పట్నవాసులు దాకా ఒంటిని కప్పే జాకెట్లనుగానీ, రవికెలను గానీ ధరించకపోవడంతో, వారి అందం సౌందర్యంగా కనిపించడం లేదు, సౌకుమారత్వం కనిపించడం లేదు. వికృత అందానికీ, మోహావేశానికీ, కామదృష్టికీ ఎరవుతున్నారు.

ఆంధ్రదేశంలోనూ, అరవ దేశంలోనూ, కర్ణాటకలోనూ ఇప్పటికీ 9 గజాల **చీర కట్టి, నిండా పమిటను కప్పుకునే సాంప్రదాయం ఉన్నది. చూడగానే సుమంగళీత్వమూ, మహాలక్ష్మి స్వరూపమూ మంగళకరంగానూ, మాతృదేవిని చూచే పూజ్యభావం కలుగుతూండాలి. శివాజీ మహారాజు గుర్రంమీద వెడుతూ, ఇలాటి వారందర్నీ చూచి నమస్కారం పెట్టి వెళ్ళేవాడట. ఆయన కళ్ళకందరూ భవానీ మాతల్లానే కనపడేవారట.** అందుకే ఆంధ్రదేశంలో గద్వాల్ చీరలకూ, పోచంపాడు చీరలకూ వెంకటగిరి చీరలకూ ఇంత గిరాకీ ఉండేది. గద్వాల చీరలు నేత చూచి తిరుమల వేంకటేశ్వరస్వామి వారికి కన్ను పడిందో ఏమో, చీరలా ఉండే గద్వాల పంచెలు జతకడుతున్నారు. చీర కట్టే సాంప్రదాయం తెలుగు, మరాటీ, తమిళుల నుంచే ప్రారంభమైంది. 'చీర కడితే శ్రీ మహాలక్ష్మిలా ఉంటావమ్మా' అని పెద్దలు అనేవారు. నిండా పమిట వేసుకోవడమే గాకుండా పాదాలవరకూ చీర ఉండాలమ్మా! ఏ దిష్టీ తగలదు, పాపిష్టి వాళ్ళ కళ్ళు పడవు. లక్ష్మీ, పార్వతీ, సరస్వతులెలా చీరలు కట్టారో చూసి అలా కట్టుకో! రవివర్మ గీచిన దమయంతి శకుంతల బొమ్మలనైనా చూచి నేర్చుకో అనేవారు, తల్లులు. ఇప్పుడు తల్లులే చీరలు కట్టడం లేదు. తొమ్మిది గజాల చీర నుంచీ ఐదూ ఐదున్నర గజాల చీరలు వచ్చేసరికి చీర సొగసే పోయింది. అర్ధనగ్న చీర కట్టిన ఆడవాళ్ళ శీలానికి భద్రతే పోయింది.

**సోయగాల ఝరి... గద్వాల జరీ**

గద్వాల, అలంపూర్ నియోజక వర్గాల పరిధిలోని గద్వాల పట్టణం, గట్టు, అయిజ, వడ్డేపల్లి మండలాలతో పాటు, ఇతర గ్రామాల్లోనూ దాదాపు రెండు వేల కుటుంబాలు జరీ చీరల తయారీలో జీవనం కొనసాగిస్తున్నారు. చేనేత కార్మికులు వారి ఇళ్ళలోనే చీరలు తయారుచేసుంటారు. ఒక్కో చీర ధర రూ. వెయ్యి నుంచి రూ. 10 వేలకు పైగా ఉంటుంది. సంప్రదాయ డిజైన్లతోనే కాక ఆధునిక డిజైన్లతో సైతం చీరలను రూపొందించడంతో మహిళలు ఈ చీరల పట్ల ఆకర్షితులవు తున్నారు. హైదరాబాద్, కర్నూలు, రాయచూరు తదితర ప్రాంతాల నుంచే కాక దేశంలోని ఇతర ముఖ్య పట్టణాల నుంచి సైతం గద్వాలకు వచ్చి జరీ చీరలను కొనుక్కుని వెళ్తుంటారు.

**శ్రీవారికి ఏటా జోడు గద్వాల పంచెలు**

గద్వాలలో తయారైన జోడు పంచెలను తిరుమల వెంకన్నకు ప్రతి ఏటా స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో మొదటి శుక్రవారం గద్వాల పట్టు పంచెలు ధరింపజేయడం సంప్రదాయంగా వస్తున్నది. రెండు నెలలు ముందే చేనేత కార్మికుల నియమ నిష్ఠలతో ఈ వస్త్రాలను రూపొందించి స్వామివారి బ్రహ్మోత్సవాలకు ముందే అందిస్తారు. నాణ్యత, మన్నికలపరంగా గద్వాల చీరలకు పోటీ లేదు. చేనేత కుటుంబాల్లో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా తమ పనితనంపై వాటి ప్రభావం లేకుండా గద్వాల ఖ్యాతిని నిలబెడుతున్నారు.

### విజ్ఞానశాస్త్ర రచనలలో మనం ముందున్నాం

తెలుగు వచ్చినన్ని సైన్స్, సైన్స్ ఫిక్షన్‌లు మరో భాషలో రాలేదు. నన్నయ కాలానికి చెందిన పావులూరి మల్లన 'గణితసార సంగ్రహం' అనే పుస్తకం రాశాడు. ఇది ఎటుగంటి పెద్దన్న రచన 'భిన్న ప్రకీర్ణ గణితం'కు అనువాదం. పావులూరి రచనను 1861లో తడికమళ్ల వెంకట కృష్ణారావు గద్యరూపంలో వెలువరించారు. ఇది పునాది. అయితే మధ్యలో పెద్దగా రచనలు లభ్యం కావడం లేదు. మళ్లీ 19వ శతాబ్దంలో వీరేశలింగం గారు కొన్ని శాస్త్ర విషయాలు రాశారు. 'సుజాత'లో 1927లో అచ్చుయింది. 'పరమాణువులో మేజువాని' పేరుతో సరిగూరి జయరావు ఈ కథ రాశారు. చంద్రుడు మీద మనకి ఎన్నో కథలున్నాయి. ఎల్. శంకరనారాయణ రాసిన 'చంద్రమండల చోద్యములు' అలాంటి కథ (హెజి వెల్స్ చంద్రలోకపు ఆదివాసులు అని ఒక రచన చేశారు). ఒద్దిరాజు సీతారామచంద్రమూర్తి 'అదృశ్య వ్యక్తి' కూడా సైన్స్ కథే. కొమ్మూరి వేణుగోపాలరావు 'మరమనిషి' వైద్యశాస్త్రం ఆధారంగా రాసిన మంచి కథ. కథల కంటె నవలలు కాస్త ఎక్కువ కనిపిస్తాయి. కొమ్మూరి, పురాణపండ రంగనాథ్, ఎన్ఆర్ నంది, యండమూరి, కేఆర్‌కే మోహన్‌వంటివారు ప్రక్రియలో కృషి చేశారు. కేన్సర్ వ్యాధి, నివారణ నవలా ఇతివృత్తంగా వచ్చిన నవల (పార్థన)కప్పగంతుల మల్లికార్జునరావు 'ది నీడిల్' పేరిట మత్తుమందుల వాడకంమీద నవల రాశారు. ఇలా ఎన్నో వచ్చాయ్.

# దేశభాషలందు తెలుగు లెస్స అంటారు!

## - ఆ లెస్సదనమును కల్పించినది తెలుగు వాగ్గేయకారుల అనన్తమైన సంకీర్తనమే!!! -



***వాగ్గేయకారులను మరిచిననాడు మన దృష్టినీ, జ్ఞాన దృష్టినీ మన వేళ్ళతో మనమే పొడుచుకున్న వారం, మన మాతృభాషకు ద్రోహం చేసినవారమవుతాం! ఇప్పటికే కవులను, కళాకారులను మరిచి ఎంతో ద్రోహం చేసి, పాపం మూట కట్టుకున్నాం. ఇంకనూ పాపం చేసి పృథ్వీ తల్లిని కూల్చవద్దు.***



'కోయని కవ్వింప కోయని కోయిల కూయసాగు తీపి గెంతు నెత్తి" అన్నారు. జోలపాటకు శిశువులు హాయిగా నిద్రపోతారు. అల ద్రేపల్లెవాడలో గోపాలుని వేణుగానం క్షీరసమృద్ధికి కారణమైనాయి. వాస్తవంగా నేడు గూడ ఆవులు సంగీతం వల్ల ఎక్కువ పాలు చేపగలవని పరిశోధకులు అంటున్నారు. – మందులకు లొంగని రోగాలను సంగీతం నయం చేయగలదని ఆధునిక పరిశోధకుల అభిప్రాయం. "పదమునకు గల అర్థమ్ము పరిమితమ్ము / వివిధ భాషలు విలసిల్లు విశ్వమందు / గుండె మాటాడక వేరిక గుండె తోడ / గానమెల్ల మానవులకు ఏకైక భాష." సంగీతం వసుధైక భాష అన్నారు. ద్వితీయ ప్రపంచ సంగ్రామ సమయంలో మధ్యధరా సముద్రంలోని మాల్టా ద్వీపంలో వివిధ దేశాలకు సంబంధించిన భటులు చేరిన ఒక సన్నివేశములను ఒక ఆంధ్ర సోదరుడు వర్ణించాడు. అచ్చట చేరినవారు అనేక భాషలకు చెందినవారు. అందరూ ఎవరి భాషలో వారి పాటలు పాడారు. ఒక తెలుగు సోదరుడు – పిల్లనగ్రోవిపై – "మధురానగరిలో చల్ల నమ్మబోదు" అనే పాట ఆలపించాడు. ఆ పాట ఆనందభైరవి రాగంలో కూర్చబడింది. అందరినీ ఆ రాగం ఆనందతన్మయులను చేసిందట. కొందరు తన్మయత్వంతో తాళం వేస్తే, అందరూ తలలూపినవారేనట. కొందరు వాయులీనం అనురూప స్వరాలాపన, కొందరు లేచి నృత్యమూ చేశారు. నృత్యం చేసిన వారిలో ఒక కెనడా దేశస్థుడు కొన్ని క్షణాలు మగ గోపికగా మారిపోయాడట. అతనికి తెలుగు భాష ఒక అక్షరం కూడా రాదు. అందుచేతనే సంగీతం ఆపాతమధురమని అన్నారు. సాహిత్యకళకు పరమావధిగా అలంకారికులు చెప్పిన – "సద్యః పరనిర్వృతి" సంగీతంలో తక్షణం సంప్రాప్తిస్తుంది. అయితే సంగీతం విలువ ఎంతో లోతైనది. రాళ్లపల్లి అనంత కృష్ణశర్మగారు గానమునకు పర్యాయపదం గాంధర్వం. పుడమికి అవ్వలి వెలుగు అందులో ఇమిడి ఉంది. సంగీతం మోక్షానికి రాచబాటయై – సంకీర్తన భక్తియోగ సాధనం అయింది. ఇక సంగీత కళలో ఆంధ్రుల అక్షఱ అదృష్టం ఎన్నదగింది. ఆంధ్రుల మాతృభాషైన తెలుగు భాష సంగీత కళకు అనువుగా ఉంటుంది. సంస్కృత భాషలో "గీత గోవిందం" వ్రాసిన పద్మావతీ చరణ చారణ చక్రవర్తి సంగీత నాట్య కోవిదుడూ అయిన జయదేవుడు హలంత పదాలను తప్పించి అజంత దీర్ఘాక్షరాలను ఎన్నుకొని అష్టపదులు కూర్చటంలో చూపాడు. నైసర్గికంగా సంగీత విద్యలో తెలుగు భాషను ఉన్న సదుపాయాలు మరే భాషలో లేవు. ఆంధ్ర భాష అజంత భాష. కావున ఔత్తరాహ భాషల కంటే – దాక్షిణాత్య భాషలకంటే గూడ అచ్చుల ప్రాధాన్య మును ఆంధ్రభాష ఎక్కువగా సంతరించుకున్నది.

సంయుక్త పదాలను బహుళంగా వివిక్తం చేసుకోవచ్చు. ద్రుతాంతములైన పదాలు ఎక్కువ. క్రియలు విభక్తులు చాలావరకు ద్రుతప్రకృతికములు. బహువచనము 'ల' కారము, ద్రుతము 'న్' మృదునాదాలు. రాగం వెలువరించే శక్తి అచ్చులకున్నట్లుగా అనునాసికములగు హల్లులకు ఉండదు. "శేషం రాగేణ పూరయేత్" అన్నట్లు హ్రస్వాలను గూడ తెలుగు బాసలో సులువుగా దీర్ఘాలుగా మార్చి పాడవచ్చు. ఉపపత్తులచే తెలుగు భాష "దేశభాషలలో లెస్స"యై సంగీత కళాభినివేశం సంతరించుకోవటం సహజమే. ఆంధ్రుల సంగీత కళాభినివేశం ప్రాక్చారిత్రోదయ సిద్ధం అనిపిస్తుంది. ఏ మహానుభావుడు స–రి–గమ–ప–ద–ని–ల తో సప్తస్వర వ్యంజనం విశ్లేషించాడో ఆ మహర్షికి మనం జేజేలు చెబుదాం. చరిత్రకు అందని భరతముని స్వరసప్తకంచే ఏర్పడే శుద్ధ జాతులతో పాటు దేశీయ విభాగాలైన కొన్ని జాతులు పేర్కొన్నాడు. 1. షడ్జోదీచ్యవతి, 2. షడ్జకైశికి, 3. షడ్జమధ్యమ, 4. రక్తగాంధారి, 5. గాంధారోదీచ్యవతి, 6. మధ్యమోదీచ్యవతి, 7. గాంధార పంచమి, 8. ఆంధ్రి, 9. నందయంతి, 10. కర్మారవి, 11. కైశికి. వీటిలో ఉదీచ్యాలు ఔత్తరాహములు గాని ఆంధ్రి – ఆంధ్రదేశ సంబంధి అనటం నిర్వివాదం. భరతమునికి పూర్వము నుండి ఆంధ్రుల సంగీత కళారాధన కొనసాగుతున్నది. ఎట్లైనా – ఆంధ్రులకు సంగీత కళారాధనలో కలిసి వచ్చిన గొప్ప అదృష్టం ఆంధ్ర భాష. అయితే ఇప్పటికి తెలిసిన మేరకు ఆంధ్ర సంగీత కర్ణాటక సంప్రదాయంలో ముడిపడి ఉంది. ఔత్తరాహ సంగీతానికి మూల పురుషుడు – క్రీ.శ. 1296–1315 నాటికి చెందిన "అమీరు ఖుస్రూ" (అలనాటి ఢిల్లీ సుల్తాన్ అలావుద్దీన్ అమాత్యుడు) అని చరిత్రకారుల కథనం. అంతకు ముందే ఉత్తరాపథంలో ప్రతికూల సభ్యతా ప్రభంజనాలు వీచుతున్నప్పుడు – భరతముని, మతంగుడు మున్నగువారు పరిపోషించిన ప్రాచీన భారతీయ సంగీత కళ దక్షిణాపథానికి ముఖ్యంగా ఆంధ్ర దేశానికి వలస వచ్చినట్లు భావించవచ్చు.

ఆ విధంగా దాక్షిణాత్య సంగీత కళ విలసిల్లింది. అయితే ఆంధ్ర సంగీతం కూడా ఆంధ్ర సంస్కృతి వలెనే ఇచ్చి పుచ్చుకునే సమరస సామరస్య సంప్రదాయం విడిచిపెట్ట లేదు. శహానా–అఠాణా–తిల్లానా మొదలైన వాటిని పేరులైనా మార్చకుండా కర్ణాట సం గీత ఔత్తరాహ సంగీతం నుండి స్వీకరిం చింది. ఆంధ్ర సంగీతానికి "కర్ణాట సంగీతం" అనే పేరు ఏవిధంగా, ఎప్పుడు ఏర్పడిందీ చెప్పటం కష్టం. అయితే పేరునకు కర్ణాట సంగీతమే గాని అది ఆంధ్రుల ఆత్మీయతా ముద్రతో అవతరించి, అభ్యుదయ పరంపరాభివృద్ధి గాంచిన సంగతి అందరూ

### విశ్వజనవాణి

భాష పుట్టె నరుని భావాలు ప్రకటింప
భాషతోనె నరుడు భాస్కరుండు
భాష కూడా ఒక్క బంధంబుగా మారె
విశ్వ జనులవాణి! వినర రంగ

**– దాశరథి రంగాచార్య**





ఏకగ్రీవంగా అంగీకరించే విషయమే. దక్షిణాపథంలోని వాగ్గేయకారుల్లో ప్రముఖులు ఆంధ్రులే. దక్షిణాపథంలో సంగీతం రాజభాషగా చిరకాలం తెలుగే ఉన్నది. ఆంధ్రుల సంగీత కళోపాసన భరత మహర్షి నుండి నేటి వరకూ అవిచ్ఛిన్నంగా కొనసాగుతున్నది. అమరావతీ శిల్ప కళాఖండాలలో నాగార్జునకొండ మొదలైన బౌద్ధ శిల్ప శిధిలావశేషాలలో కన్పించే జంత్ర వాద్య విశేషాలు నృత్యనర్తకీ గణాలు. పౌరాణిక శిల్పాలలో దేవాలయ ప్రాంగణంలో కన్పించే నృత్య భంగిమలు, ఆంధ్రులు రచించిన సంగీత లక్షణ సారస్వతంతో పాటు లభించే అసంఖ్యాక కీర్తనలు, పదాలు ఆంధ్రుల సంగీత కళాభినివేశానికి ఉదాహరణలు. నన్నయ మహాకవి రాజరాజ నరేంద్రుని ఆస్థానంలోని వైణిక గాయకులను పేర్కొన్నాడు. చాళుక్యులు, కాకతీయులు, రెడ్లు, విజయనగర ప్రభువులు, వెలమదొరలు దేవాలయాలలో అంగరంగ వైభవాల కోసం చేసిన దానాలు లెక్కకు మిక్కిలి ఉన్నాయ్. ఏ శుభకార్యానికైనా సన్నాయి, డోలు మొదలగు జంత్ర వాద్యాలే ఆంధ్రదేశంలో వైదిక మంత్రాలతో పాటు, సంగీతం, పౌరోహిత్యం నిర్వహించింది. నన్నయ మహాకవికి పూర్వం నుండి పరిణతి చెందుతూ వస్తున్న తెలుగు ఛందస్సునకు ఆహారం సంస్కృతమే అయినా ఆంతర్యం సంగీతమే. ఆంధ్రదేశంలో అవతరించిన సంగీత లక్షణ గ్రంథాలు, "నృత్యరత్నావళి"ని వ్రాసిన కాకతీయ సేనాని "గీతరత్నావళి"ని కూడా వ్రాశాడు. ఆ గ్రంథం లభించటం లేదు. ప్రోలయవేమారెడ్డి "నృత్తగీత కళాసల్లీలోపేతోత్సవుడు", రాచకొండ సర్వజ్ఞ సింగమ నాయకుని "సంగీత రత్నాకర వ్యాఖ్య", "సంగీత సుధాకరము" ఆంధ్రదేశంలో వెలసిన గొప్ప సంగీత గ్రంథాలు. కాశ్మీరదేశ పండితుడైన శార్ఙ్గదేవుడు దేవగిరిని ఏలిన సింఘన భూపాలుని ఆస్థాన కరణం. అతడు క్రీస్తు శకం 12వ శతాబ్ధి ప్రథమ కాలం నాటివాడు. భారతదేశంలో ఉత్తరోత్తర దిశలో ఉన్న కాశ్మీరం నుండి దక్షిణానికి వలస వచ్చింది శార్ఙ్గదేవుడు మాత్రమే కాదు – అతనితో పాటు భారతీయ సంగీత కళ కూడా దక్షిణాపథానికి వలస వచ్చింది. శ్రీనాథ మహాకవికి ఆశ్రయప్రదాతయైన కొండవీటి ప్రభువు పెదకోమటి వేమభూపాలుడు "సంగీత చింతామణి" వ్రాశాడు. క్రీ॥శ॥ 16వ శతాబ్ది నాటి విజయనగర సామంతుడు సాళువ గోపేంద్ర తిప్పభూపాలుడు "తాళదీపిక" అనే గ్రంథం వ్రాశాడు. తాళ్లపాక అన్నమాచార్యుల వారికి ఆశ్రయమిచ్చినవారు ఈ వంశీయులే. తాళ్లపాక అన్నమాచార్యులు 32 వేల కీర్తనలు వ్రాసిన వేంకటేశ్వరస్వామి భక్తుడు. ఆ వంశంలోని వారందరూ గాయకులే. **"జో అచ్యుతానంద జోజో ముకుందా లాలి పరమానంద రామగోవింద"** అంటూ నేటికీ తెలుగు తల్లులు పాడే ఈ జోలపాటను వ్రాసింది తాళ్లపాక అన్నమాచార్యులే అని చాలామందికి తెలియకపోవచ్చు. ఆయన వ్రాసిన "సంకీర్త లక్షణం" లక్షణ గ్రంథాన్ని అతని మనుమడు తాళ్లపాక చిన్నయ్య సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించాడు. అన్నమాచార్యులవారికి సమకాలీనుడు – కన్నడ భాషలోని గొప్ప వాగ్గేయకారుడు పురందరదాసు. ఆయన తిరుమల వచ్చినప్పుడు అన్నమాచార్యుల వారిని సందర్శించినట్లు చెబుతారు. శ్రీకృష్ణదేవరాయల ఆస్థానకరణం బండారు లక్ష్మీనారాయణ కవి రాయల అంతఃపురంలో నాట్యాచార్యుడు. విజయనగర సామ్రాజ్య సంస్థాపకుడుగా చరిత్రలో చిరస్మరణీయమైన విద్యారణ్యస్వామి వారే సంగీత సామ్రాజ్య సంస్థాపనకు గూడ సూత్రధారియై "సంగీత సారం" అనే గ్రంథం వ్రాశారు. ఆ గ్రంథం నేడు దొరకకపోయినా అది తంజాపుర రాజ్యాధీశుడు ఆంధ్ర రఘునాథ నాయకులు వ్రాసిన "సంగీత సుధ"కు ఆధారమని అందే ఉన్నది. ఆంధ్రుల సంగీత కళాతపస్సుకు నిదర్శనప్రాయం "అచ్యుతాయమేళం". అచ్యుతరాయ, రఘునాథ భూపమేళములు అలనాటి వీణకు ఏర్పడ్డాయి. రఘునాథరాయలు "జయంతసేన" రాగం కల్పించినట్లు తెలుస్తోంది. సంగీత కళాజగత్తుకు ఆంధ్రులు సమర్పించిన కానుక తెలుగు భాషతో పాటు వీణ. ఆంధ్రదేశంలో ఆవిర్భవించిన సంగీత లక్షణ గ్రంథాలు 17వ శతాబ్దిలో పేర్కొనదగినది సోమనాధుని "రాగవిబోధం". స్వర రాగాల స్వరూపం ఇంత సుస్పష్టంగా వివరించు గ్రంథ మింకొకటి లేదని రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారి అభిప్రాయం. "రాగతాళ చింతామణి" వ్రాసిన పోలూరి గోవిందకవి ఈ లక్షణ గ్రంథాన్ని గద్యపద్యమయంగా వ్రాశాడు. "తాళదశ ప్రాణదీపిక" కూడా ఇతడు వ్రాసినదే. సంగీత కళకు తెలుగులో పుట్టినన్ని లక్షణగ్రంథాలు మరి ఏ భాషలోనూ పుట్టలేదు. ఈ లక్షణగ్రంథాలకు ఉదాహరణప్రాయాలైన లక్ష్యాలు – సంగీతకృతులు ఆంధ్రప్రదేశంలో తామరతంపరలుగా వెల్లివిరిశాయి. తెలుగునేల నాలుగు చెరగుల పేరుకెక్కిన వాగ్గేయకారుడు రామదాసు అనే బిరుదనామం ధరించిన గోపన్న భద్రాచలంలో తహసీలుదారుగ ఉండి శ్రీరామకైంకర్యం చేసిన భక్తవతంసుడు. "సంగీత కృతి" రామదాసు చేతిలో సిద్ధి పొందింది. కూచిపూడి అగ్రహారానికి సమీపంలోనే ఉన్న మువ్వ గ్రామ వాసి క్షేత్రయ్య. ఇతడు ఎన్నో పాటలు (పదాలు) వ్రాశాడు. ఇతని పాటలు మువ్వగోపాల ముద్రతో సుప్రసిద్ధాలు. వీటిని దేవదాసీలు మిక్కిలి ప్రచారానికి తెచ్చారు. కర్ణాటక సంగీతానికి స్వర్ణయుగం అని చెప్పదగినది





## కళ్ళకు విందు నేత్రావధానం

'కనులు మాటలాడుననీ' అనే పాట మకుటంలో నిజం ఎంత ఉందో డాక్టర్ నిడమర్తి లలితా కామేశ్వరి శ్రీమతి కాళీభొట్లు రమాకుమారిలు చేసిన నేత్రావధానం తిలకించిన వారికి బోధపడుతుంది. ఏడెనిమిది అడుగుల దూరంలో ఎదురుగా వీరిరువురు అవధానులూ కూర్చుని – ప్రేక్షకుల నుంచి అప్పటికప్పుడు ఎంపిక చేసిన పృచ్ఛకులు ఒక్కొక్కరు కాగితంపై వ్రాసిన అంశాన్ని వారిలో ఒక మహిళావధానికి అందచేస్తే, వారు ఎవరికి కనిపించకుండా లోలోపల చదువుకుని కళ్ళతో సైగల రూపేణ అవధానం చేస్తారు. ఆ సైగల ఆధారంగా ఐదు–పది నిమిషాల వ్యవధిలో ఎదురుగా కూర్చున్న మరో మహిళావధాని మరో కాగితంపై పృచ్ఛకులు అడిగిన విషయం ఉన్నదున్నట్లుగా వ్రాసి చూపడం ప్రేక్షకులకు కొత్త కొత్త అవధానాలు వస్తూన్న నవీనయుగంలో ఇదో నవ్య అవధానం అయింది.

*We Provide your comfortable Stay and Tasty Food Hospitality*

Bhimas Deluxe Hotel

(PROPRIETORS BHIMAS HOTELS LIMITED)

34-38, G.Car Street (Near Railway Station),
TIRUPATI - 517 501 (A.P.)
Phone : 0877-2225521, 6669199, Fax : 2225471
Website : www.bhimasdeluxehotels.com
E-mail : bhimasdeluxe@rediffmail.com

త్యాగరాజ కృతులు అవతరించిన కాలం. ఇది 18వ శతాబ్దిలో ప్రారంభం. 1764–1864 ప్రాంతం నాటి త్యాగరాజు జంగమ సంగీత సుధార్ణవమై జీవయాత్ర సాగించి, సంఘానికి ఒక సువిశాల సంగీత సామ్రాజ్యాన్ని బహూకరించింది, తాను భిక్షాటనం వృత్తిగా పెట్టుకొని, అమూల్యాలైన కృతుల్ని వెలయించాడు. అనేక కృతులకు కర్త అయిన త్యాగరాజు పాడుకున్న బాణీలే గురుశిష్య పరంపరగా నేటికీ సజీవంగా ఉన్నాయి. త్యాగరాజ కృతులు ఆ వాగ్గేయకారుడు పాడిన విధంగానే అర్వాచీనులూ పాడుతున్నారు.

ఆంధ్రదేశంలో పుట్టి సంస్కృతంలో కృతులు వ్రాసినవాడు నారాయణతీర్థులు. వీరి కృష్ణలీలా తరంగిణి. తరంగాలుగా సుప్రసిద్ధం. ఈ పాటలను ఆంధ్రదేశంలో జయదేవుని "గీత గోవిందం" గేయాలతో పాటు తెలుగువారు పాడుకుంటున్నారు. తెలుగు సంగీత సభలలో మృదంగంతో పాటు "వయోలిన్" చోటుచేసుకున్నది. దీనిని ఆంధ్ర సంస్కృతికి అనువుగా "వాయలీనం" అని సంస్కృతీకరించారు. ఈ పాశ్చాత్య జంత్రవాద్యాన్ని కర్ణాటక సంగీతానికి చక్కగా మలచినవాడు దీక్షితర్ గారి కుమారుడు బాలస్వామి దీక్షితులు. ఆంధ్రప్రదేశ్‌లో వాయులీనానికి ప్రఖ్యాతి గాంచినవారు ద్వారం వేంకట స్వామి నాయుడుగారు, మైసూరులో చౌడప్పగారు. ఆంధ్రుల గానకళాభినివేశ సంప్రదాయం కాపాడిన ఆధునికులలో డాక్టరు శ్రీపాద పినాకపాణిగారు. వీరి శిష్యులు నేదునూరి కృష్ణమూర్తి. శ్రీరంగం గోపాలరత్నం మున్నగు వారు పినాకపాణిగారి బాణీని ప్రతిష్ఠించారు. ఆధునికులలో వాగ్గేయకారుల కొనసాగించిన ఖ్యాతి మంగళంపల్లి బాలమురళీ కృష్ణగారికి చెందుతుంది. వెలసిన క్రొత్త సంప్రదాయం లలిత సంగీ తం. ఆధునిక యుగంలో ఔత్తరాహ సంగీతమే గాక అంతర్జాతీయ సంగీత ప్రభావం తెలుగు వారి మీద పడింది. ఆంధ్ర సంస్కృతికి సహజమైన సహజమైన సహన సామరస్యాల వలన ఆంధ్ర సంగీతం ఒక సరికొత్త మలుపు తిరిగే సినిమా కారకులుగా మారారు.

## మలేషియా తెలుగువారి తెలుగు అభిమానం



ప్రపంచ తెలుగు మహాసభలు ఎక్కడ జరిగినను మలేషియా నుంచి ప్రత్యేక విమానంలో తెలుగువారు ప్రతినిధులుగా పాల్గొనేందుకు వస్తుంటారు, దశాబ్దాలుగా ఈ సాంప్రదాయం కొనసాగుతూంది. ప్రపంచ తెలుగు మహాసభలకు తొలి విదేశంగా మలేషియా తెలుగువారే ఆతిథ్యమిచ్చారు. మొన్నగా ఉగాదినాడు జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య ద్వైవార్షిక మహాసభలకు కూడా మలేషియాయే అతిథ్యమిచ్చింది. మలేషియా తెలుగు సంఘం అధ్యక్షుడు అచ్చయ్యకుమార్ మహత్తర కృషి చేస్తున్నారు. మలేషియా నుంచి వస్తున్న తెలుగువారిలో దాదాపు 80 శాతం మంది తొలి పర్యాయం ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నారని, ఆయన చెప్పారు. సుమారు రెండు వందల సంవత్సరాల క్రితం కోస్తాంధ్ర నుంచి మలేషియా వలన వెళ్ళిన తెలుగువారి వారసత్వాన్ని నేటితరం తు.చ. తప్పకుండా పరిరక్షిస్తుంది. భజనలు, చిడతలు వంటి జానపద కళలు త్వరలో తెలుగు భాష సంస్కృతుల పరిరక్షణ విషయంలో మలేషియా తెలుగు సంఘ కృషి నిరుపమానం. అకాడమిని ఇక్కడ 2013లో నెలకొల్పే ప్రతిపాదనకు మలేషియా ప్రభుత్వం తెలుగు సంఘానికి ఎంతగానో సహకరిస్తున్నది. మలేషియాలో దాదాపు మూడు లక్షల మంది తెలుగువారున్నారు, సంఘానికి 30 శాఖలు ఉన్నాయ్. అక్కడ తెలుగు తరగతులు నిర్వహిస్తున్నారు.

## చిరునవ్వుకు – సిగపువ్వు



**అదిగో! అదిగో బాపూజీ" అంటూ జనం తోసుకువచ్చేవారు. 'బాపూజీ' కాకుంటే 'చాచా నెహ్రూ' అని గంతులేసేవారు. ఆయన కాకుంటే 'టాగోర్' అని విస్మయపడేవారు. 'షేక్స్‌పియర్' అని వింతగా చూసేవారు. లేదా వినోబాభావే అని. 'వివేకానందుడు' అని భ్రాంతిపడేవారు. ఈ విశేషానుభవం – ఎన్నెన్నో వేదికలపై బహుముఖ వేషధారి, ఫన్‌డాక్టర్ చంద్రశేఖరానికి భారత ప్రజానీకం చెల్లించిన మహోన్నతమైన కానుక. కేవలం మూడంటే మూడు నిమిషాల వ్యవధిలోనే ఒక వేషం నుంచి మరో వేషం మార్చుకుని కళాహృదయాలను ముక్కున వేలేసుకునేలా చేసిన కీర్తిశేషుడు ఫన్‌డాక్టర్ చంద్రశేఖరం కళాలక్ష్మికి సిగపువ్వు, చిరునవ్వు.**

ఆంధ్రదేశంలో కూడా లేని గుండ్రటి అక్షఱాల నామఫలకాలు అక్కడి రవాంగీ బజారులో ఎక్కువగా కనిపిస్తాయ్. ప్రపంచ తెలుగు సమాఖ్య స్థాపన జరిగిన ఇరవై సంవత్సరాల్లో పదవ ప్రపంచ మహాసభకు మలేషియా నెన్నుకోవడం సమంజసమైన విషయం. 20 సంవత్సరాల క్రితం చెన్నయ్‌లో జరిగిన తొలి తెలుగు ప్రపంచ మహాసభకు 250 మంది మలేషియా తెలుగువారు ప్రత్యేక విమానంలో వచ్చారు.

తెల్ల పంచె కట్టు తీరు, పైన ఓ తెల్ల ఖద్దరు దోవతీ కట్టి దోషరహితమైన తెలుగును అనర్గళంగా మాట్లాడే శ్రీ కొణిజేటి రోశయ్య ఈ దశమ ప్రపంచ తెలుగు మహాసభలను ప్రారంభించడంలో నిలువెత్తు శ్రీకృష్ణదేవరాయలలా ప్రభావించాడని తెలిసింది. అలాటి రాజకిరీటం పెట్టి మీసములు పెట్టి, చీనాంబరాల చీని వస్త్రము ధరిస్తే అలాగే ఉంటాడీ ఎనిమిది పదుల వయసులో రోశయ్య – ఆయన దేశంపై ఎంతటి ప్రేమ కలదో, తెలుగుపై అంతకన్నా ప్రేమ ఉన్నది. ఆయన సభల్లో మాట్లాడినప్పుడు తెలుగు అష్టదిగ్గజ కవులు గుర్తుకువస్తారు. తెలుగువాడికి నోబుల్ బహుమతి వచ్చిందనే మంచి మాట కోసం ఎదురు చూస్తున్నానన్నారొక సభలో!

తెలుగింటి బిడ్డ, పుట్టింటివారూ, అత్తింటివారు శ్రీమంతులు, రాజాధిరాజులు యైనప్పటికినీ 'దేశమంటే మట్టి కాదోయ్ మనుష్యులోయ్' అన్న సూత్రబద్ధులై సమాజ సంక్షేమం కోసం నడుము కట్టిన మునగాల రాజాగారాబుల పట్టి కె.సి.పి. సంస్థల వెలగపూడి రామకృష్ణ కోడలయిన ల॥స॥ రాలైన ఇందిరాదత్ దక్షతలో, రాజకీయ వాసనలు చొరబడకుండా, నేటి, రేపటి తెలుగు సమాజం, భాషల సేవ కోసం, ప్రపంచ తెలుగు సమాఖ్య కోసమే పుట్టినట్టు అహరహమూ, అకుంఠితమైన సారధ్య, సేవలను చేస్తూ, స్వంత వనరుల్లోని ధనాన్ని ఖర్చుపెడుతూన్న అధ్యక్షురాలు ఇందిరాదత్ గారి కృషి ఆకాశము నంటిన చుక్కలదాకా ఆంధ్ర భాషా వైభవాన్ని తీసుకువెడుతుందనడానికి తెలుగుకు దన్నుగా ఉన్న మలేషియా తెలుగువారితో కలిసి మహాసభలు జరిపించడమొక గొప్ప విశేషం. భూమి గుండ్రంగా ఉన్నదట్టుగా మలేషియాలో అప్పటి అమాత్యవర్యులు తిమ్మరుసుకు సరియైన జోడీయైన మండలి వేంకట కృష్ణారావు మలేషియా సమంజసమని భావించినట్లు ఈ పదవ ద్వైవార్షిక సభలు జరగడం విశేషం. అప్పటి వృద్ధతరం మదిని సోమనాయుడు, భీసెట్టి నూకయ్య, పాల్ నాయుడు వేసిన తెలుగు కంకరబాటను సిమెంటు బాటగా పటిష్ఠపరిచి, ఇప్పటి యువతరం మలేషియా తెలుగు సంఘం వెలుగు బాటకు తెచ్చింది. ప్రభుత్వం దృష్టిలో తెలుగువారే ఉండేవారు. ఇప్పటి యువతర సారధ్యంలో తెలుగుదనం తెలుగుధనంగా వెలిగిపోతున్నట్టు రాజు, ప్రధానమంత్రి ప్రభుత్వ అధికారుల దృష్టికి కొనిపోయినవాడు బూరిబుగ్గల డా॥ అచ్చయ్యకుమార్ రావు.

వృత్తిరీత్యా అచ్చయ్యకుమార్ రావు వైద్యుడు. మాతృభాష తెలుగు, తెలుగువారి పెదవులపై ఖుషీగా, కూచిపూడి నృత్యంలా నర్తనం చేయాలంటే – దానికి బలమైన కృషి ఔషధం వాడాలి. వృద్ధతరంలోని తెలుగును, యువతరంలోకి ఇంజెక్టు చేయాలి. తల్లి, చెల్లి కోసం తపించినట్టు తల్లి భాష కోసం తప్పించాలంటే తరతరాల పరంపరలోని అంతరాల్లోకి వెళ్ళాలి, తెలుగు భాషాభిమానం బలవర్ధం కావాలంటూ యువతరంలోకి మెండుగా తెచ్చాడు కనుకనే ఈనాడు మలైనాడులో ఆనాటి తెలుగు జానపద గీతాలు, భక్తిరస సంకీర్తనం, భజనలు, చెక్కభజనలు చిడత కోలాటములు కూడా అక్కడే ఉండి, అదే ఆంధ్రదేశమేమో అనిపిస్తున్నట్టు చేసాడు, ప్రతీ తెలుగువాడు ప్రక్క తెలుగువాడితో తెలుగులోనే మాట్లాడే సంప్రదాయం అక్కడే ఉన్నది. తెలుగు పండుగలను సాంప్రదాయబద్ధంగా, సాంప్రదాయ దుస్తులతో చేస్తాడు. అది ఆంధ్ర దేశంలో ఉన్నదా? ఆ సభలకు వెళ్ళినవారందరూ చూసి నేర్చుకోండి!

# ఈల పాటకు ఆద్యుడూ - రంగస్థలమ్మీదా, వెండితెర మీదా కృష్ణ పాత్రని దీటుగా పోషించిన ఘన ఘనాపాటి

# కె. రఘురామయ్య!



జపాను వెళ్ళి శ్రీకృష్ణ పాత్రను రంగస్థలమ్మీద పోషించినప్పుడు, ప్రేక్షకులందరూ సాక్షాత్తూ కృష్ణుడు భువికి దిగి వచ్చాడన్నారు. రఘురామయ్య దుస్తులను ఆయన మకాము చేసిన యింటివారే ఉతికి చలువ చేసి, మా జీవితాలు ధన్యమయ్యాయన్నారు. ఈ అదృష్టం ఒక్క రఘురామయ్యకే దక్కింది.

సినిమా, రంగస్థలాలు రెండింటిలోనూ పద్యనటునిగా ప్రభవించినవాడు రఘురామయ్య ఒకడే అనడంలో అతిశయోక్తి లేదు. నాగేశ్వరరావు, ఎన్టీ రామారావుల కన్నా ఎక్కువ ప్రేక్షకాభిమానం సంపాదించినవాడు రఘురామయ్యే! తనకనువుగాని పాత్రను ధరించనని ధీమాగా చెప్పినవాడూ రఘురామయ్యే! ఇందుకు బి.ఏ. సుబ్బారావు నిర్మించిన 'పల్లెటూరి పిల్ల' చిత్రమే సాక్ష్యం. సాఫీగా, సుందరంగా, సౌమ్యంగా, సలిలతంగా నటించే రఘురామయ్యను తన సాంఘిక చిత్రం 'పల్లెటూరి పిల్ల'లో రఘురామయ్య, అంజలీదేవి నాయకీ నాయకులుగా కొన్ని దృశ్యాలు చిత్రీకరించడం జరిగింది. అందులో పోరాట దృశ్యాలున్నాయని తెలియగానే, నేను ఆ దృశ్యాలకు న్యాయం చేయలేనని తనకు పోరాట దృశ్యాల్లో నటించే అనుభవమూ, ఆసక్తీ లేదని సునిశితంగా సుబ్బారావుగారికి చెప్పి తనకు తానుగా తప్పుకోవడం రఘురామయ్య గొప్పతనం ఒకరికే దక్కింది. తరువాత ఆ నాయక పాత్రను అక్కినేని నాగేశ్వరరావు నటించారు. నాగేశ్వరరావు ఎన్టీ రామారావుల సరిసమాన నాయక పాత్రల కలయిక కూడా 'పల్లెటూరి పిల్ల' చిత్రమే తొలి చిత్రం.

రఘురామయ్య ఆనాటి జానపద చిత్రాలన్నిటిలోనూ నాయక పాత్రను ధరించారు. కృష్ణవేణి నిర్మించిన శోభనాచల చిత్రాల్లో ఎక్కువ చిత్రాలకు రఘురామయ్య నాయకుడు. రఘురామయ్య ఈలపాటను ఇందిరాగాంధీ పిలిపించుకుని విన్నారు. అది అద్భుతమైన గానప్రయోగం. అంతకుముందుగానీ, ఆ తరువాత గానీ అలా ఈలపాటను సుశ్రావ్యంగా పాడినవారు లేరు. గోకులంలో గోపాలకృష్ణుడు గోవుల మధ్య మురళి వాయించినట్టుగా ఉండేది. రఘురామయ్య జపాను నుంచీ రాగానే ఆయన శిష్యుడూ, సుప్రసిద్ధ హాస్యనటుడైన పద్మనాభం కొంతమంది మిత్రులతో గోష్ఠి ఏర్పాటుచేసారు. నేనూ ఆ గోష్ఠి నందు పాల్గొన్నాను. నన్ను గురువుగారూ యని సంబోధించేవాడు. అతని జెబ్బలు ఉక్కు ఊచలు కన్న బలిష్ఠమైనవి. ఒకసారి కండరాలు బిగించి, 'ఈ జెబ్బమీద గట్టిగా కొట్టండి' అన్నాడు. నా చేయి పీసరపీసరయిపోయింది. అది వ్యాయామ శరీరం, స్నేహపాత్రుడు, నిగర్వి. సినిమాలలోనూ, నాటకాల్లోనూ నటించే ఆదోని లక్ష్మిని వివాహం చేసుకున్నాడు. ఆ దంపతుల కుమార్తె కూడా, సినీమాల్లో నటించింది. కలియుగకృష్ణుడు, ఈల పాటగాడు, పద్యాలాపనలో ప్రసిద్ధుడైన రఘురామయ్య 1975 సం॥ము ఫిబ్రవరి 24న స్వర్గలోకవాసులకు తన పాటను వినిపించడానికి తరలిపోయాడు. (మార్చి 5 రఘురామయ్య జయంతి సందర్భంగా ఈ వ్యాసం ప్రచురించడమైనది.)

# ఈల పాటల్లో ఓలలాడించిన కలియుగ కృష్ణుడు రఘురామయ్య

రాముడుగా, కృష్ణుడుగా రంగస్థలంలోను, వెండితెర పైన నటించి ప్రేక్షకుల, సంగీతశ్రోతల అభిమానాన్ని పొందిన తొలి తరం నాయక హీరో నటుడు రఘు రామయ్య. నాటకాలలో వివిధ పాత్రల్లో నటించి పేరు తెచ్చుకోవడమేకాకుండా, ఆయన ఈలపాట మాధుర్యానికి పరవశించిన ప్రేక్షకులు, వేసే నాటకం ఏదైనా ఈలపాట పాడకుండా ఆయనను రంగస్థలంనుంచి దిగనిచ్చేవారుకాదు. నాటకం చూడటానికి వెళ్ళలేనివారు దూరంగా వుండి ఆయన పాడిన పాటలు, పద్యాలు వింటూ, ఆయన నటనను మదిలో ఊహించుకుంటూ ఆనందించేవారు.

ఈలపాట రఘురామయ్య పేరు ఆయనకు సార్థకమైంది. ఆయన నటించిన సినిమా అన్నా, నాటకమన్నా అభిమానులు చూడటానికి ఉత్సాహంతో పరుగులు తీసేవారు. 1933లో సరస్వతీ సినీ టోన్ పతాకాన పోతిన శ్రీనివాసరావు బొంబాయిలో నిర్మించిన 'పృథ్వీపుత్ర' చిత్రం రఘురామయ్య నటించిన తొలి చిత్రం. అప్పటికే రంగస్థల నటుడుగా మాత్రమే ప్రేక్షకాదరణ పొందారు. తరువాత కృష్ణ పాత్రను 1935లో 'కుచేల' చిత్రంలో తొలిసారి పోషించి ప్రశంసలు పొందారు. తరువాత 1961లో నిర్మించిన 'కృష్ణ కుచేల' చిత్రంలో కృష్ణుడుగా నటించి మెప్పు పొందారు.



ఈలపాట రఘురామయ్య
1901-1975

సినీ నటుడు కాకముందే రంగస్థల నటునిగా రాముడు, కృష్ణుడు, తదితర నాయక పాత్రల్లో విశేష ఆదరణ పొందారు. 8వ ఏట 1908లో తెనాలిలో భక్తరామదాసు నాటకంలో యడవల్లి సూర్యనారాయణ ప్రోత్సాహంతో రఘు రాముని పాత్ర పోషించడం అప్పటికీ బాలుడుగా రాగాలు పలికిస్తూ పాడు తుండేవారు. గుంటూరు జిల్లా సుద్దపల్లిలో కళ్యాణం నరసింహారావు వెంకట సుబ్బమ్మల పుత్రరత్నం. 1900వ సంవత్సరంలో జన్మించినప్పుడు ఆయనకు తల్లిదండ్రులు వెంకటసుబ్బయ్య అని పేరు పెట్టారు.

8వ ఏట నుంచే నటన కొనసాగిస్తే, టీనేజ్‌లో ఉన్నప్పుడే 'శ్రీకృష్ణ తులాభారం' నాటకంలో రుక్మిణిగా, రామదాసు నాటకంలో కమలగా, 'ధరణికోట'లో రాణి వంటి స్త్రీ పాత్రలు పోషించి మెప్పించారు. 1916లో మద్రాసులో 'భక్త రామదాసు' నాటకాన్ని ప్రదర్శించినప్పుడు కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు వెంకటసుబ్బయ్య పేరును 'రఘురామయ్య'గా మార్చారు. 'శకుంతల' నాటకాన్ని కలకత్తాలో ప్రదర్శించినప్పుడు రవీంద్రనాథ్ ఠాగూర్ ఆ నాటకాన్ని చూసి, రఘురామయ్యను 'నైటింగేల్ ఆఫ్ ది స్టేజ్' బిరుదు ప్రదానం చేస్తూ గౌరవించారు.

1933 నుంచి 1975 వరకు వివిధ చిత్రాల్లో అపవాదు, భక్త తులసీదాసు, గొల్లభామ, రాధిక, బ్రహ్మరథం, సతీసక్కుబాయి, శ్రీకృష్ణమాయ, కచదేవయాని, తల్లిప్రేమ, మదాలస, మాలపిల్ల, ప్రపంచం, శ్రీకృష్ణతులాభారం, శ్రీకృష్ణ రాయబారం, శ్రీరామాంజనేయ యుద్ధం, భక్త అంబరీష, ఉషా పరిణయం, దేవాంతకుడు, సత్యహరిశ్చంద్ర, దక్షయజ్ఞం వంటి 100 చిత్రాలకు పైగా కీలకమైన పాత్రలు పోషించారు. విలన్‌గానూ నటించారు. విదేశాల్లో అనేక నాటక ప్రదర్శనలు యిచ్చారు. గానకోకిల, గానగంధర్వ, నాట్యకళా దురంధర, నటశేఖ, నట చక్రవర్తి, నాటక కళా శిరోమణి, మురళి లేని ముద్దుకృష్ణుడు వంటి బిరుదులను ప్రేక్షకాభిమానులు రఘురామయ్యకు ప్రదానం చేసారు.

**కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది!**

చూపుడు వేలు మడతపెట్టి, దానిని నాలుక క్రిందకు జేర్చి, నోటి ద్వారా రాగయుక్తంగా వేణువులా చాలాసేపు ఈలపాటను పాడుతుండేవారు. అలా ఈయనకు ఈలపాట రఘురామయ్య అనే పేరు సార్థకమయింది.

తను పాడే పాటలు, పద్యాలను హిందుస్థానీ సంగీతాన్ని సంగమించి చేసి కొన్ని రాగాలను ఆ సంగీతంలో కలగలపి, మంచి విరుపులతో, ముక్తాయింపులతో పాడి రసజ్ఞులైన ప్రేక్షకులను ఆనంద డోలికల్లో ఊగించేవారు. తన ఈలపాటని, మధుర గానాన్ని వినిపించేవాడు. అంతటి సునిశిత గానప్రజ్ఞా విశేషాలు గల నటుడు మరల పుట్టలేదు.

Devotion to Purity

# తరతరాల వుమ్మిడి వంశీయుల బంగారు నగలు తయారీ పవిత్రతను కడలి అంచులు దాటించిన ఖ్యాతి వి.బి.జె. వారికి దక్కుతుంది

వుమ్మిడి బంగారు చెట్టి తరం అంటే రంగారు బంగారు ఆభరణాల తయారీ వంశ పారంపర్యం బంగారం మేలిమి ఉన్నట్లు **V.B.J.**(వి.బి.జె) అని పేరున వాసిగొన్న ఖ్యాతి విదేశాలకు కూడా పాకింది.

**ఇటీవల విజయ ఉగాది పర్వపరంగా కౌలాలంపూర్‌లో జరిగిన 10వ ప్రపంచ తెలుగు మహాసభతో పాల్గొన్న బంగారు నగల స్టాలు వెరీ బెస్టు జ్యువెలరీ యని ప్రపంచ ప్రతినిధుల మెచ్చుకోలు అందుకున్నది.**

ఇదంతా వారి తాతగారు వుమ్మిడి ఆంజనేయులు గారు, వారి కుమారుడు రఘునాధ్ గారికీ, రఘునాధ్, లవకుశుల వంటి వారి కుమారులు జితేంద్ర, అమరేంద్రలకిచ్చిన శిక్షణ, క్రమశిక్షణ, మేలుతనపు గుణశీలం నొప్ప చెప్పడమే కారణం. వారిని వజ్ర పరిశీలనలో నిపుణులుగా తీర్చిదిద్దుటకు బెల్జియం కూడా పంపించారు. వివేకానందుడు కాలిడిన చికాగో నగరంలోని వేంకటేశ్వరుని శిరమున కోట్ల విలువగల వజ్ర ఖచిత సువర్ణ కిరీటం చేసి యిచ్చినప్పుడే, ఆ దేవ దేవుడు కామధేనువు కల్పవృక్షాలనుగ్రహం సదా పొందేట్లు చేయడం అస్మదాదుల కానందం కల్గించింది. ఈ సందర్భంగా **రఘు(రామ)నాధ్, కుశల (జితేంద్ర) లవ (అమరేంద్ర)** కుమారుల, అంకిత గుణ పవిత్ర (Devotion Purity) విధాన ద్వయాన్ని అభినందిస్తూన్నాం.



నిర్వాహక కుమారులు జితేంద్ర, అమరేంద్రల నడుమ రఘునాథ్

